ప్రజాశక్తి
మంగళవారం 16 ఏప్రిల్ 2024 8 పేజీలు

కర్నూలు నంద్యాల

నిలిచిన 'మురుగు'

- సాగని నీటి శుద్ధి కేంద్రం నిర్మాణం - నగర వాసులకు తప్పని అవస్థలు

కర్నూలు నగరంలో మురుగు నీటిని శుద్ధి చేసేందుకు నిర్మించ తలపెట్టిన మురుగు నీటి శుద్ధి కేంద్రం ముందుకు కదలడం లేదు. దీంతో మురుగు నీరు శుద్ధి కాకుండా తుంగభద్ర, హంద్రీ, కెసి కెనాల్‌లో చేరడంతో నీళ్లన్నీ కలుషితం అవుతున్నాయి. నగర వాసులకు మురుగు నీటి కష్టాలు తప్పడం లేదు...

నిర్మాణాన్ని పరిశీలిస్తున్న నాయకులు (ఫైల్)

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని మురుగు నీరు అంతా తుంగభద్ర, హంద్రీ, కెసి కెనాల్‌లో చేరి కలుషితమై దుర్గంధాన్ని వెదజల్లుతోంది. దుర్వాసనను పీల్చి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. ప్రజలకు మంచి చేయాలని తలంపుతో నగరంలోని జమ్మి చెట్టు సమీపంలో హిందువుల శ్మశాన వాటిక పక్కన హంద్రీనదికి ఆనుకొని అప్పటి పురపాలక పరిపాలన, పట్టణ అభివృద్ధి శాఖ, కర్నూలు నగరపాలక సంస్థ అమృత్ పథకం నిధులతో మురుగునీటి శుద్ధి కేంద్రం నిర్మాణం చేపట్టింది. 2020 సెప్టెంబర్ 27న రూ.47.93 కోట్ల అంచనాలతో ఎమ్మెల్యే ఎం.ఎ.హాఫీజ్‌ఖాన్, ఎంపీ డాక్టర్ ఎస్.సంజీవ్ కుమార్, కమిషనర్ డికె.బాలాజీ, కలెక్టర్ వీర పాండ్యన్ ఆధ్వర్యంలో వార్త 3లో

శ్మశాన వాటిక నిర్వాహకులు హంద్రీనదిని కబ్జా చేస్తున్నారు

- టి.మల్లికార్జున, స్థానికుడు

పాలకుల అండదండలతో అధికారుల సహకారంతో హంద్రీ నదిని హిందూ శ్మశాన వాటిక వారు కబ్జా చేస్తున్నారు. చుట్టూ కాంపౌండ్ గోడను కట్టుకొని అనుభవించాలని చూస్తున్నారు. మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని త్వరగా పూర్తి చేయకపోతే రూ.కోట్లు ఖర్చు చేసినా వృథా అవుతాయి.

పాలకులకు చిత్తశుద్ధి లేదు

- ఖలీల్ అహ్మద్, చిత్తారి వీధి

శిలాఫలకాలు వేశారు. పనులు చేయడంలో చిత్తశుద్ధి లేదు. మురుగునీరు శుద్ధి కేంద్రం పూర్తి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ప్రభుత్వం నుండి బిల్లులు రావడం లేదనే నెపంతో పనులు మధ్యలో ఆపేశారు. ఇలా చేయడం వల్ల ధరలు పెరిగాయని నెపంతో మళ్లీ అంచనాలను పెంచుకునేందు కు కాంట్రాక్టర్లు ఆలోచిస్తున్నారు. మురుగునీటి శు ద్ధి కేంద్రం పూర్తి చేయకపోతే చిత్తారివీధి ప్రజలతో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాకు సిద్ధమవుతాం.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీనివాసులు

త్వరలో జిల్లాకు ఎన్నికల అబ్జర్వర్లు

- కలెక్టర్ శ్రీనివాసులు
- అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించేందుకు జిల్లాకు సాధారణ, వ్యయ, పోలీస్ అబ్జర్వర్లు త్వరలో రానున్నారని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఆయన ఛాంబర్‌లో ఎన్నికల అబ్జర్వర్లు, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమాలపై లైజన్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ, నంద్యాల, బనగానపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకులుగా ఎ. దినేష్ కుమార్ (ఐఎఎస్), శ్రీశైలం, నందికొట్కూరు, పాణ్యం, డోన్ నియోజకవర్గాలకు పంకజ్ కుమార్ (ఐఎఎస్)లు రానున్న నేపథ్యంలో ఎన్నికల అబ్జర్వర్ల ఏర్పాట్లపై దృష్టి సారించాలని లైజన్ అధికారులను ఆదేశించారు. నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎస్. మణికందన్ (ఐఆర్‌ఎస్), ఆళ్లగడ్డ, బనగానపల్లె, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులుగా కిరణ్ తొట్టుపురం అసోకన్ (ఐఆర్ఎస్), శ్రీశైలం, నందికొట్కూర్, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులుగా టికారాం మీనా (ఐఆర్ఎఎస్), నంద్యాల జిల్లా పోలీస్ అబ్జర్వర్‌గా హిమాన్షు శంకర్ త్రివేది (ఐపిఎస్) రాక దృష్ట్యా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ఆర్అండ్‌బి అతిథి గృహాల్లో అవసరమైన మరమ్మతులు చేపట్టి పరిశు భ్రంగా ఉంచాలన్నారు. అవసరమైన చైర్స్, టేబుల్స్, ఇతర మౌలిక వార్త 3లో

18న నోటిఫికేషన్ విడుదల

- జిల్లా ఎన్నికల అధికారి సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఏప్రిల్ 18న నోటిఫికేషన్ విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ఫార్మ్‌లను ఈరోజు సాయంత్రం నుండి ఇస్తామన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు వచ్చి ఫలానా అభ్యర్థి కోసం ఫార్మ్‌తీసుకొని వెళ్తున్నామని సంతకం చేసి తీసుకొని వెళ్లాలన్నారు. ఏప్రిల్ 18న ఉదయం గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల్లోపు పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తామ న్నారు. నామినేషన్ల వేయడానికి వచ్చే వారి వాహనాలను రెండు వందల మీటర్ల దగ్గరే ఆపేస్తామన్నారు. అభ్యర్థితో పాటు నలుగురు వ్యక్తులకు మాత్రమే నామినేషన్ వేయడానికి అనుమతి ఉంటుందన్నారు. పబ్లిక్ హాలిడేల్లో, ఆదివారం రోజున నామినేషన్లు స్వీకరిస్తామన్నారను. పోస్టల్ బ్యాలెట్‌కు ఇప్పటి వరకు 14వేల వరకు దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఎసెన్షియల్ సర్వీసెస్, ఎన్నికల్లో విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు వర్తిస్తుందని, ఈసారి పోస్టల్ బ్యాలెట్ ఉద్యోగుల వార్త 3లో

మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

వార్త మెయిన్‌లో...

తారతమ్యాలులేని అభివృద్ధి

- నందికొట్కూరు రోడ్ షోలో నందమూరి బాలకృష్ణ

నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన రోడ్ షోలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పాల్గొన్నారు.

బిజెపి, దాని మిత్రులను ఓడించండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

ప్రజాశక్తి - నంద్యాల

రాబోయే ఎన్నికలలో కేంద్రంలో బిజెపిని, రాష్ట్రంలో బిజెపికి వత్తాసు పలుకుతున్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలను ఓడించాలని సిపిఎం నంద్యాల జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ పార్టీ సభ్యులకు సూచించారు. సిపిఎం నంద్యాల పట్టణ కమిటీ జనరల్ బాడీ సమావేశం సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి దేశాన్ని మొత్తం ఆదాని, అంబానీ చేతుల్లో పెట్టిందని, దేశాన్ని వీళ్ళిద్దరూ దోచుకు తింటున్నారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆదాని ఆస్తి రూ. 60 వేల కోట్లు ఉండేదని, ఇప్పుడు రూ. 16 లక్షల కోట్లు అయిందన్నారు. బిజెపి ప్రభుత్వంలో సామాన్య మానవుడు బతికే పరిస్థితి లేదన్నారు. అన్నదాతలకు ఇచ్చిన హామీలను బిజెపి పదేళ్ల పాలనలో ఏమాత్రం మోడీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. 44 లేబర్ చట్టాలను నాలుగు చట్టాలుగా తయారు చేశారని, మైనార్టీలకు వ్యతిరేకంగా సిఏఏ చట్టాన్ని అమలు చేయాలని చూస్తున్నారని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కూడా మార్చాలని చూస్తున్నారని చెప్పారు. దేశంలో అన్నదమ్ముల్లా కలిసిమెలసి ఉన్న హిందు, ముస్లిం, క్రిస్టియన్ సోదరులను వేరుచేసి మత చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. దేశాన్ని నాశనం చేస్తున్నా నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కోరారు. రాష్ట్రానికి తలమానికంగా ఉన్న వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వం అమ్మాలని చూస్తున్నా వైసిపి, టిడిపిలు నోరు విప్పడం లేదన్నారు. కాబట్టి ఎన్నికల్లో వైసిపి, టిడిపిని రాష్ట్రంలో ఓడించి లౌకికవాదాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కేఎండి గౌస్, డి లక్ష్మణ్, వెంకట లింగం, సీనియర్ నాయకులు తోట మద్దులు, నాయకులు శివ, జైలాన్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు నిర్మలమ్మ, మాబాష, సాయి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్

వారం లోపు నమోదు చేసుకోండి : కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పోలింగ్ రోజున హెల్పర్స్‌గా విధులు నిర్వహించాలనుకున్న ఎన్ సిసి (నేషనల్ క్యాడిట్ కార్ప్స్,) మాజీ సైనిక ఉద్యోగులు, రిటైర్డ్ పోలీసులు వారి పేర్లను వారం రోజుల లోపల నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సాధారణ ఎన్నికలు 2024 సందర్భంగా ఎన్‌సిసి మాజీ సైనిక ఉద్యోగులు, రిటైర్డ్ పోలీసులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు 2024 సందర్భంగా పోలింగ్ రోజున పోలింగ్ స్టేషన్ల నందు హెల్పర్లుగా విధులు నిర్వహించాలనుకున్న ఎన్‌సిసి మాజీ సైనిక ఉద్యోగులు, రిటైర్డ్ పోలీసులు వారి పేర్లను వారం రోజుల లోపల సమర్పించాలన్నారు. ఎన్‌సిసి, విద్యార్థి సంఘాల వారు ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధం లేని వారుగా ఉండాలని 15-16 సంవత్సరాల వయసు గల వారై ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రైవేట్ సెక్యూరిటీ వారిని కూడా వినియోగించుకుంటామని కలెక్టర్ చెప్పారు. నమోదైన పేర్లను పోలీస్ శాఖ వారి ద్వారా పరిశీలించామన్నారు. సంబంధిత హెల్పర్స్‌ను పోలింగ్ సిబ్బందితో పాటు తీసుకొని వెళ్లడంతో పాటు భోజన సదుపాయం కూడా కల్పిస్తామన్నారు. నడవలేని ఓటర్లను హెల్పర్స్ వీల్ చైర్ ద్వారా తీసుకురావాల్సి ఉంటుందని, ఓటు వేయడానికి వచ్చిన వద్ధులకు కూడా సహాయకారిగా ఉండవలసి ఉంటుందన్నారు. విధులు నిర్వహించే హెల్పర్స్‌కు పారితోషకం కూడా ఇస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ కె.మధుసూదన్ రావు, ఎన్నికల సూపరిండెంట్ మురళి, సైనిక వెల్ఫేర్ అధికారి,ఎన్‌సిపి మాజీ సైనిక ఉద్యోగులు, రిటైర్డ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ దీపాల అలంకరణలో గుండ్రేవుల ఉరుసు

ప్రజాశక్తి- సి బెళగల్

మండలంలోని గుండ్రేవులలో బడేశా ఖాద్రి ఉరుసు సందర్భంగా సోమవారం గంధం ఉత్సవంలో భాగంగా దర్గాను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఇక్కడే భక్తులకు, బక్తాధులకు సర్పంచి మాధవి గ్రామ పెద్దలు శ్రీనివాసా రెడ్డి ఉచిత తాగునీటి సౌకర్యం కల్పించారు. గ్రామంలో ట్రాఫిక్ సమస్య లేకుండా ఎస్ఐ తిమ్మారెడ్డి ఆదేశాలతో పోలీస్ సిబ్బంది గట్టి చర్యలు చేపట్టారు. ఇక్కడే నేడు జరిగే ఉరుసు సంబరాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ తిమ్మారెడ్డి అన్నారు.

భరోసా ఇస్తున్నాం స్వేచ్ఛగా ఓటేయండి : ఎస్‌పి.కృష్ణకాంత్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించారని కర్నూల్ జిల్లా ఎస్‌పి జి.కృష్ణ కాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్‌పి విజ్ఞప్తి చేశారు. ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఎస్‌పి తెలిపారు. ఎస్‌పి ఆదేశాల మేరకు జిల్లాలోని కర్నూలు, పత్తికొండ , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లలోని పలు ప్రాంతాలలో కేంద్ర సాయిధ బలగాలైన 'సశస్త్ర సీమా బల్' సిబ్బందితో కలిసి పోలీసులు పలుచోట్ల కవాతు నిర్వహించారు.

సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలను ఎస్‌పి పరిశీలన

ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కర్నూలు జిల్లా ఎస్‌పి జి.కృష్ణ కాంత్ సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలను సోమవారం పరిశీలించారు. ఇందులో భాగంగా కర్నూలు తాలుకా పోలీసుస్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలైన గార్గేయపురం గ్రామం, పి. రుద్రవరం గ్రామాలను సందర్శించి ఆయన పరిశీలించారు. అక్కడ భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పోలీంగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. మే 13 న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అందరూ సహకరించాలని జిల్లా ఎస్‌పి కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస రెడ్డి, కర్నూలు తాలుకా ఎస్ఐ ఎసి. పీరయ్య, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు : ఎంపిడిఒ

ప్రజాశక్తి-మద్దికేర

ఉపాధి హామీ వేతనదారులు వడ దెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిడిఒ అలివేలమ్మ అన్నారు. మద్దికేరలో ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధి హామీ వేతనం 300కు పెంచామన్నారు. వేతనదారులు సమయపాలన పాటిస్తూ సమర్థవంతంగా పనులు చేసుకోవాలన్నారు. ఎండలు అధికంగా ఉండడంతో ఉదయం ఆరు గంటలకే వెళ్లి 11 గంటల లోపు తిరిగి వచ్చేలా పనులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడి పకీరప్ప ఎపిఒ నర్సిరెడ్డి , ఇసి రాఘవేంద్ర, టిఎ లు, ఎఫ్ఎలు పాల్గొన్నారు.

నామినేషన్ల సహాయ కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో కేంద్ర ఎన్నికల మార్గదర్శకాల ప్రకారం ఈ నెల 18 నుండి నామినేషన్ల పర్వం ప్రారంభమై 25న మధ్యాహ్నం మూడు గంటలకు ముగుస్తుంది. జిల్లా ఎన్నికల అధికారి సృజన ఆదేశాల మేరకు 137 అసెంబ్లీ నియోజకవర్గం భార్గవ్ తేజ ఆదేశాల మేరకు కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయంలోని పాత కౌన్సిల్ హాల్ లో నామినేషన్ల ప్రక్రియలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు నామినేషన్ల సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.భార్గవ తేజ సోమవారం ఒక ప్రకటనలు పేర్కొన్నారు. సహాయ కేంద్రాన్ని ఎ. భార్గవ్ తేజ పరిశీలించారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఈ హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నామినేషన్ పత్రాలను కూడా అందుబాటులో ఉంచామన్నారు.

తుగ్గలిలో నీటి సమస్యను పరిష్కరించండి...

ప్రజాశక్తి-తుగ్గలి

మండల కేంద్రమైన తుగ్గలిలో నీటి సమస్య తీవ్ర రూపం దాల్చిందని వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్థులు సిపిఎం మండల కార్యదర్శి శ్రీ రాములు ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడిఒ విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విష్ణువర్ధన్ రెడ్డి, నెట్టికల్లు, రామాంజనేయులు, నాగరాజు, ఆంజనేయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే ఆ సమస్యలు పరిష్కరించందని వారు ఎంపిడిఒను కోరారు. అదేవిధంగా గొర్రెలకు, మేకలకు, పశువులకు నీటి సమస్య ఉందని అందుకు టాంకర్ల ద్వారా నీటిని అందించాలన్నారు. నీటీ కోసం దూర ప్రాంతాల నుండి ఎడ్లబండ్ల ద్వారా మోటార్ సైకిల్ ద్వారా నీటీని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఇక్కడ ఏర్పడిందని వారు ఆందోళన వెలుబుచ్చారు. నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా స్పందించి గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు, రాజా శిఖామని, యేసయ్య,గోపాల్, ఫణి, వీరాంజనేయులు, గురుమూర్తి పాల్గొన్నారు.

ఎంపిడిఒ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

సిఎంకు ఉమ్రాహ్ నీళ్లు, ఖర్జూర అందజేసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ఉమ్రాహ (మక్కా) యాత్ర వెళ్లొచ్చిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పవిత్రమైన మక్కా జమ్-జమ్ నీళ్లు ఖర్జూర ఇచ్చి జగనన్న పై వైసిపి అల్లాహ దీవెనలు ఉండాలని ప్రతేక్య దువా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి పై పెత్తందారుడు చంద్రబాబు దాడి అనంతరం...కృష్ణా జిల్లా కేసరపల్లి క్యాంప్ వద్ద కలిసిన పలువురు వైసిపి ముఖ్య నాయకులు కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ పెత్తందారుల కుట్రలను ఛేదించడానికి మళ్లీ జనంలోకి జగనన్న వచ్చారని అన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం : వైసిపి

పజాశక్తి-కర్నూలు క్రైమ్

కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని కర్నూలు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి ఇంతియాజ్ , ఎంపి అభ్యర్థి బివై రామయ్య అన్నారు. సోమవారం 'ఇంటింటికి ఇంతియాజ్' కార్యక్రమంలో భాగంగా నేడు నగరంలోని 10వ వార్డులో కర్నూలు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎ.ఎం.డి. ఇంతియాజ్‌కు, కర్నూలు పార్లమెంట్ వైసిపి అభ్యర్థి బివై రామయ్యకు ప్రజల నుండి విశేష స్పందన రావడంతో పాటు వారిద్దరిని కచ్చితంగా భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని చెప్పడం ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు. వారందరికీ అన్నివేళలా అండగా ఉంటామని వైసిపి అభ్యర్థులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి.మోహన్ రెడ్డి, కర్నూలు నంద్యాల జిల్లాల వైసిపి కోఆర్డినేటర్ రామ సుబ్బారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు అహ్మద్ అలీ ఖాన్, తెర్నేకల్ సురేందర్ రెడ్డి, మొయిద్ ఖాన్, నగర కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంతియాజ్‌కు. బివై రామయ్యకు గజమాలతో స్వాగతం పలుకుతున్న వైసిపి నాయకులు

నిలిచిన 'మురుగు'

మొదటి పేజీ తరువాయి...

కాంట్రాక్టర్ అయ్యప్ప ఇన్‌ఫ్రా ప్రాజెక్టు ప్రయివేట్ లిమిటెడ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో శిలాఫలకం వేసి శంకుస్థాపన చేశారు. అక్కడితో చేతులు దులుపుకున్నారు. మురుగునీటి శుద్ధి కేంద్రం తయారైతే దుర్వాసన, దోమల బెడద ఉండదని ఎదురుచూస్తున్న నగర ప్రజలకు పాలకుల మాటలు నీటి మూటల్లాగా తయారయ్యాయి. త్వరగా పూర్తయితే నదులు కలుషితం కాకుండా ఉంటాయని భావించిన నగర ప్రజలకు పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో నీటి శుద్ధి కేంద్రం మధ్యలోనే నిలిచిపోయింది.

రూ.48 కోట్లు ఏమయ్యాయి..?

వక్కెర వాగు, హంద్రీ నదుల్లో చేరుతున్న మురుగునీటిని శుద్ధి చేసేందుకు నాలుగేళ్ల క్రితం అమృత్ పథకం కింద మంజూరైన రూ.48 కోట్లు ఏమయ్యాయని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి ప్రభుత్వ అధికారులను, పాలకులను ప్రశ్నించారు. పాలకులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి నీటిశుద్ధి కేంద్రాన్ని త్వరగా పూర్తి చేయాలి. హంద్రీ, వక్కెర, తుంగభద్ర నదుల్లో నీరు కలుషితం కాకుండా పైపులైన్‌ల ద్వారా నీటి శుద్ధి కేంద్రానికి చేర్చి శుద్ధి చేసి ఆ నీటిని పంట పొలాలకు, నగరంలోని పార్కులు, డివైడర్ల మధ్య వేసిన మొక్కలకు వాడుకోవాలని సూచించారు.

వైసిపిని వీడిన మరళి సర్పంచి

- టిడిపిలో చేరిన సర్పంచి గ్రూపు

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళం మండలం మరళి సర్పంచి మల్లయ్య, ఆయన గ్రూపు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. సోమవారం టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య ఆధ్వర్యంలో టిడిపి అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి పార్టీ కండువా వేసి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచి మల్లయ్య మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో తనతో పాటు చాలామంది సర్పంచులు నష్టపోయారని తెలిపారు. అభివృద్ధి పనులు చేసిన వాటికి బిల్లులు ఇవ్వలేని ధీనస్థితిలో జగన్ ప్రభుత్వం ఉందన్నారు. తాను నిరక్షరాసుడినని, కొంతమంది తాను చేసిన అభివృద్ధి పనులకు తనను నమ్మించి, థంబ్ (వేలిముద్ర) తీసుకొని డబ్బులు తీసుకున్నారని వాపోయారు. వైసిపిలో తగిన గౌరవం లేకపోవడంతో పార్టీ మారుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గుండప్ప గారి నగేష్, హరిజన నగేష్, ఎల్లప్ప, ముద్దుకప్ప తదితరులు తన గ్రూపు టిడిపి కండువా కప్పుకుంటునట్లు తెలిపారు. తాను, తన గ్రూపు రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపునకు కృషి చేస్తామని చెప్పారు. సీనియర్ నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, తోవి రామకృష్ణ, జ్ఞానేశ్, రాజానగర్ సుబ్బరాజు, రామలింగన్న, తెలుగు యువత సురేష్ నాయుడు, క్యాంప్ చిన్నాన్న, రామన్న గౌడ్, అంపయ్య, మాజీ ఎంపిటిసి బాబు, ముకేష్, తిమ్మయ్య పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన ఉరుకుంద ఎంపిటిసి

మండలంలోని ఉరుకుంద ఇండిపెండెంట్ ఎంపిటిసి లక్ష్మి, పొట్లయ్యతో పాటు మరో 30 మంది టిడిపిలో చేరారు. టిడిపి అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి పార్టీ కండువా వేసి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాఘవేంద్ర రెడ్డి గెలుపునకు, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాఘవేంద్రరెడ్డి

త్వరలో జిల్లాకు ఎన్నికల అబ్జర్వర్లు

మొదటి పేజీ తరువాయి...

సదుపాయాలు కల్పించాలన్నారు. అబ్జర్వర్లకు అవసరమైన రిపోర్టులను సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి అత్యవసర సేవలందించే 33 విభాగాల వ్యక్తులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఫారం–డి 12లో వివరాలు పొందుపరిచి సంబంధిత రిటర్నింగ్ అధికారులకు ఈ నెల 16వ తేదీలోగా సమర్పించేలా చర్యలు తీసుకోవాలని నోడల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజ, జిల్లా సహకార అధికారి వెంకటసుబ్బయ్య, సిపిఓ వేణుగోపాల్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి బషీరున్నిసా బేగం, భూగర్భ జల ఉపసంచాలకులు రఘురాం, పరిశ్రమల జిల్లా మేనేజర్ శ్రీనివాస యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతోనే రాఘవేంద్ర రెడ్డి కుటుంబానికి గుర్తింపు

- విమర్శలు చేసే ముందు గతాన్ని గుర్తుకు తెచ్చుకోవాలి

- సర్పంచి భీమయ్య, వైస్ ఎంపిపి రాఘవేంద్ర

ప్రజాశక్తి - మంత్రాలయం

ఎమ్మెల్యే చొరవ వల్లనే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి కుటుంబానికి గుర్తింపు వచ్చిందని, విమర్శలు చేసే ముందు గతాన్ని గుర్తుకు తెచ్చుకోవాలని సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర తెలిపారు. సోమవారం వాసవీ కల్యాణ మండపంలో బీసీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మాధవరం రామిరెడ్డి గతంలో పదేళ్లుగా టిడిపి నుంచి ప్రజా రాజ్యం పార్టీలో ఉన్నా గుర్తింపు రాలేదని తెలిపారు. వైసిపిలో చేరిన తర్వాత ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల సహకారంతో జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కెడిసిసి బ్యాంకు ఛైర్మన్ పదవి ఇవ్వడం ద్వారా ఇంత గుర్తింపు వచ్చిందని చెప్పారు. వైసిపి వల్ల లబ్ధి పొందిన రాఘవేంద్రరెడ్డి గతాన్ని మరిచి విమర్శలు చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను వివరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అభివృద్ధి విషయంలో ఎవరూ చెప్పాల్సిన అవసరం లేదని, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని నాలుగో సారి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

18న నోటిఫికేషన్ విడుదల

మొదటి పేజీ తరువాయి...

చేతికి ఇవ్వడం జరగదన్నారు. పోస్టల్ బ్యాలెట్‌ను పోస్ట్‌లో పంపించే పద్ధతి ఉండదన్నారు. డిఆర్ఒ మధుసూదన్ రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి.నారాయణ, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ప్రెసిడెంట్ మొహమ్మద్ అక్బర్ హుస్సేన్, బిఎస్‌పి జిల్లా ఇంఛార్జి జి.అరుణ్ కుమార్, బిజెపి స్పోక్స్ పర్సన్ సాయి ప్రదీప్, , టిడిపి లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ ఎల్వీ ప్రసాద్, వైసిపి జిల్లా సెక్రెటరీ ఎస్.రాజేష్‌బాబు, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళీ పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 122/2023.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd.,
Rept. by its Legal Officer
.... Disputant
And
B. VIJAYA KUMAR & Others
...Opponents

1. B.Vijaya Kumar, S/o.Pompapathi,Hindu Aged about 43years, Occ: Private Employee, R/o.H.No.11-76,Kondaveeti Prantham, Yemmiganur, Kurnool Dist.
2. M.Eranna,S/o.M.Balaiah,Hindu Aged about 40years, Occ: Private Employee C/o.H.No.1/1173-8,GeethaNagar, Opp:TTD Kalyanamandapam, Yemmiganur Kurnool Dist.
3. S.Krishna Reddy,S/o.S.Somi Reddy, Hindu Aged about 32years, Occ: Private Employee, C/o. H.No.1/1173-8,Geetha Nagar, Opp:T.T.D.Kalyanamandapam Yemmiganur Kurnool Dist.

NOTICE TO OPPONENTS No. 1 TO 3

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 30-04-2024 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 128/2023.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd.,
Rept. by its Legal Officer
.... Disputant
And
G. LAKSHMAIAH & Others
...Opponents

1. G.Lakshmaiah, S/o.G.Mohan, Hindu Aged about 51years, Occ:Business, R/o. H.No.5-143,Nesepeta, Peapully, Kurnool Dist.
2. V.Mahesh, S/o. V.Shekar, Hindu Aged about 40years, Occ: Private Employee, H.No.81/46, Obulaiah Nagar, Kurnool, City & Dist.
3. D.Lalitha,D/o.D.Ramudu,Hindu Aged about 29years,Occ:Private Employee H.No.7-264, T.R.Nagar, Dhone, Kurnool Dist.
4. N.Abdul Rajak, S/o.N.Yousuf, Muslim Aged about 34years, Occ: Private Employee, H.No.19-29-1, Kothapeta, Pattikonda, Kurnool Dist.

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 30-04-2024 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 129/2023.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd.,
Rept. by its Legal Officer
.... Disputant
And
O. RAVI SHANKAR & Others
...Opponents

1. O.Ravi Sankar, S/o.O.Sudhakara, Hindu Aged about 50years, Occ: Private Employee, R/o.H.No.1-110,Kocheruvu,Dhone, Kurnool Dt.
2. M.Srikanth, S/o.M.Rajeswara Rao, Hindu Aged about 26years, Occ: Private Employee, R/o. H.No.51-95-K5-83-8, Venkata Ramana Colony, Kurnool City & Dist.
3. K.Anjaneyulu,S/o.K.Raghu Ramudu, Hindu Aged about 28years, Occ: Private Employee, R/o. H.No.S6-570, APSP SAP CAMP, Kurnool City & Dist.

NOTICE TO OPPONENTS No. 1 TO 3

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 30-04-2024 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 132/2023.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd.,
Rept. by its Legal Officer
.... Disputant
And
K. RAGHAVENDRA & Others
...Opponents

1. K.Raghavendra,S/o.K.Sathis Babu,Hindu Aged about 38years,Occ: Finance Business, R/o.H.No.44-16G-33-5, SBI Officers Colony, Kurnool City & Dist.
2. T.Thirupathi Rao,S/o.T.Krishna Rao, Hindu Aged about 30years, Occ: Private Employee, R/o.H.No.40/321,2nd Floor, Lord's Square Shoping Mall, Bhaskar Nagar, Abdulakhan Etate, Kurnool City & Dist.
3. S.Jakir Hussain,S/o.Hussain Saheb, Muslim Aged about 30years, Occ: Private Employee,R/o H.No.40/321, 2nd Floor, Lord's Square Shoping Mall, Bhaskar Nagar, Abdulakhan Etate, Kurnool City & Dist.

NOTICE TO OPPONENTS No. 1 TO 3

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 30-04-2024 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 59/2022.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd.,
Rept. by its Legal Officer
.... Disputant
And
C. REVATHI & Others
...Opponents

1. E.R.Sai Pradeep, S/o. E.R.K. Prasada Rao Hindu aged about 46 years. I.T H.No: 405, V.C.Recidency, Venkatadri Nagar, Kurnool (Dt).
2. V.Malinidevi W/o.E.R.Sai Pradeep Hindu aged about 47 years. Agricultural Extesnion Officer, Narsapuram. H.No: 405, V.C.Reidency, Venkatadri Nagar, Kurnool(Dt).
3. K.Vivekanand, S/o. K.Lakshmanna Hindu aged about 46 S.A(Maths) Z.P.H.S, Kothapeta Dhone . H.No.78-8-2-3, Krishna Nagar, Kurnool (dt).
4. S.Anil Kumar, S/o. S.Anjaiah Hindu aged about 36 I.T . H.No.87-124, Srilakhmi Nagar, Kurnool(Dt).
5. T.Gurumurthy S/o. T.Obulesu Hindu aged about 36 Sr Accountent District Treasury Office Kurnool. H.No. 9-27, Sangala(v) Chippagiri (m)Kurnool (Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 5

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 30-04-2024 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 92/2021.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd.,
Rept. by its Legal Officer
.... Disputant
And
P. CHINNA RAMADAS & Others
...Opponents

1. P.Chinna Ramadas, S/o. T.Chinnaiah. Hindu aged about 56 years. Farmer(Dt) H.No: 2/150, Kairawadi (v) Gonagandla(M) Kurnool (Dt).
2. S.B. Sreedevi, W/o. B.Madanna(Late), Hindu aged about 49 years. Librarian Asst.M.S, Z.P. High School, Yemmiganur. Kurnool H.No: 2-8B, Pedda Majeed, Mandal Pedda Marriveedu, Kurnool(Dt).
3. B.Venkateswarlu, S/o. B.Chinna Mahanandi. Hindu aged about 50 years. School Asst Z.P.H.S Yerrakota (v) Yemmiganur (m) Kurnool.(Dt). H.No.1/1225, Geetha Nagar, Yemmiganur, Kurnool, (Dt).
4. B.G.Madanna S/o.B.G. Anumanthu, Hindu aged about 54 years. S.A Teacher Yemmiganur. Z.P.H.S. H.No: 1-3667-E S-R Colony, Yemmiganur, Kurnool.(D.t).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 30-04-2024 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 127/2023.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd.,
Rept. by its Legal Officer
.... Disputant
And
Y. KAMALAMMA & Others
...Opponents

1. Y.Kamalamma, W/o.Y.Pedda Babu, Hindu aged about 42years, Occ: House Wife, R/o.H.No.1-1140-17, Kota Hanuman Nagar Yemmiganur, Kurnool Dist.
2. G.Rafiq,S/o.G.Raja Sab,Muslim Aged about 43years,Occ: Business, R/o. H.No.9/135-1,Mugathi Peta, Yemmiganur,Kurnool Dt
3. S.Raghavendra,S/o.S.Bheemaiah,Hindu Aged about 36years, Occ: Private Employee, R/o.H.No.1/1173-8, Geetha Nagar, Opp: TTD Kalyanamandapam Yemmiganur, Kurnool Dist.
4. S.Jaleel,S/o.S.Mahaboob Peera, Muslim Aged about 36years, Occ: Private Employee, R/o. H.No.1/1173-8, Geetha Nagar, Opp: TTD Kalyanamandapam Yemmiganur, Kurnool Dist.

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 30-04-2024 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 16/2022.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd.,
Rept. by its Legal Officer
.... Disputant
And
B. NAZIRUNNISA BEGUM & Others
...Opponents

1. B.Nazirunnisa Begum, w/o. B.Mansoor. Muslim aged about 47 years. House Wife . H.No: 18/482-1, Court Road, Yemmiganur, Kurnool (Dt).
2. B.Mansoor S/o B.Bade Saheb, Muslim aged about 49 years. Vocational Training Instrucation, Z.P.H.S Gonagandla, Kurnool. H.No: 18/482-1 Court Road, Yemmiganur Kurnool (Dt).
3. B.Abudul Khaleel S/o. B.Bade Saheb. Muslim aged about 59 B.S.N.L Employee, Yemmiganur. H.No.18/609, Court Road, Yemmiganur, Kurnool (Dt).
4. B.Khalik S/o B.Bade Saheb, Muslim aged about 46 years. Business. H.No: 307, Residency, Gooty Road, Kallur, Kurnool. (D.t).
5. V. Madhu sudhanachari, S/o. V.Shivaiah, Hindu aged about 51 years. Business. H.No: 4-10/A, Manchala, Manthralayam, Kurnool (Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 5

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 30-04-2024 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

మరోసారి అవకాశమివ్వండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఈ ఐదేళ్లలో నంద్యాల నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేశానని, మరోసారి తనకు అవకాశం ఇవ్వాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ప్రజలను కోరారు. సోమవారం నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ ములాన్ పేటలో 12వ వార్డ్ ఇంచార్జ్ గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ మజీద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శిల్పా, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసాలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వైసిపి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ రాకేష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, చింత సుదర్శన్ రెడ్డి, బిందెల సుదర్శన్, రామలింగారెడ్డి, పడకండ్ల సుబ్రమణ్యం, సలాం ముల్లా, దాల్ మిల్ అమీర్, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, నెరవాటి సత్యనారాయణ, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గంగి శెట్టి శ్రీధర్, నంది ప్రింటింగ్ సుదర్శన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, డాక్టర్ నిరంజన్ రెడ్డి, డాక్టర్స్ వింగ్ ఎస్ఎండి రఫీ, ఏపీ ఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, గంగుల జనార్ధన్ రెడ్డి, అడ్డగల్ల మల్లికార్జున్, కంబం శ్రీనివాస్, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, బింగుమల్ల శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

14, 15వ వార్డుల్లో : నంద్యాలలోని 15వ వార్డు గిరినాథ్ సెంటర్, 14వ వార్డు సరస్వతి నగర్‌లో కౌన్సిలర్స్ అనూష, విమలమ్మ, వార్డు ఇన్చార్జ్‌లు సాయిరాం రెడ్డి, సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సతీమణి నాగిని రవి సింగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నంద్యాలను అభివృద్ధి చేసిన వారికి మరో అవకాశం ఇవ్వాలని, మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని, నంద్యాల ఎమ్మెల్యేగా శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని ఆశీర్వదించాలని ఆమె ప్రజలను కోరారు.

ఎన్నికల ప్రచారంలో వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి

కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న గోకుల్ కృష్ణా రెడ్డి

వైసిపి నుండి కాంగ్రెస్‌లోకి చేరిక

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల పట్టణంలోని 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి సమక్షంలో 60 కుటుంబాలు వైసిపిని వీడి కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. కాంగ్రెస్ కార్యకర్త ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి ఆయన కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి జనాదరణ రోజురోజుకూ పెరుగుతోందన్నారు. అందుకే పార్టీలో చేరికలు జోరుగా సాగుతున్నాయని అన్నారు. నంద్యాల పట్టణంలోని తోట లైన్, బాల్కొండ హాల్, అంటికోట, నెరవాటి బాల సుబ్బయ్య తోటలో ప్రచారం పూర్తయ్యిందని తెలిపారు. ఈ ఎన్నికల్లో నంద్యాలలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు..

115 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : మండలంలోని అంకిరెడ్డి పల్లె, కొలిమిగుండ్ల, కనకాద్రిపల్లె, కోటపాడు, తుమ్మలపెంట, పెట్టికోట, చింతలాయపల్లె, నందిపాడు, కలవటాల, బెలుం సింగవరం, బెలూం గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న 115 మంది వాలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీవో సాయి కృష్ణకు అందజేశారు. ఎంపిడిఒ మాట్లాడుతూ ఇప్పటికే 120 మంది రాజీనామా చేశారన్నారు.

నేడు ప్రచారాన్ని విజయవంతం చేయండి

- వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువి రెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : కొలిమిగుండ్ల మండలంలో నేడు జరిగే ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువి రెడ్డి కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నేడు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు సాయంత్రం 3గంటలకు బెలుం సింగవరం, 4 గంటలకు బందార్లపల్లి, 5 గంటలకు తుమ్మలపెంట, 6 గంటలకు గొర్వి మానిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జరుగుతుందని, మండల నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారదులు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రెండు గడ్డివాములు దగ్ధం

ప్రజాశక్తి - రుద్రవరం : మండలంలోని ఎల్లావత్తుల గ్రామంలో రూ.2 లక్షల విలువ చేసే రెండు గడ్డివాములు దగ్ధమయ్యాయి. వివరాలు.. గ్రామానికి చెందిన రైతులు పెద్ది హరి, పాణ్యంలకు చెందిన పశుగ్రాసం గ్రామ సమీపంలో నిలువ ఉంచారు. విద్యుత్ తీగలు ఒకదానికొకటి ప్రమాదవశాత్తు తగలి నిప్పురవ్వలు పడడంతో పశుగ్రాసం పూర్తిగా దగ్ధమైంది. పశుగ్రాసం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించాలని బాధిత రైతులు కోరారు.

ముగిసిన చౌడేశ్వరి దేవి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవి బ్రహ్మోత్సవాలు వసంతోత్సవంతో ముగిశాయి. సోమవారం ఉదయం 8 గంటలకు శ్రీ చౌడేశ్వరి దేవి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వసంతోత్సవం నిర్వహించారు. సిబ్బంది, భక్తులు చౌడేశ్వరి దేవి ఉత్సవ విగ్రహాలకు కోనేటిలో వసంతోత్సవం నిర్వహించారు. ఈ నెల 9వ తేదీ నుండి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ జి కామేశ్వరమ్మ ఆధ్వర్యంలో చౌడేశ్వరి దేవి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో ఆలయ పూజారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

వసంతోత్సవం నిర్వహిస్తున్న భక్తులు, సిబ్బంది

వైసిపి ప్రభుత్వంలో దళితులకు రక్షణ కరువు : బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె

వైసిపి ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేదని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో సంజామల మండలం బొందలదిన్నె గ్రామానికి చెందిన నీసు ప్రసాద్, నీసు కర్ణ, నీసు నడిపి చెన్నయ్య, బెల్లం చంద్రశేఖర్, బెల్లం భాస్కర్, రమేష్, సురేంద్ర, నీసు భాస్కర్, వెంకటేశ్వర్లు, యేదాసు, నాగేంద్ర, మద్దిలేటి, రంగయ్య, ఏసురత్నం, అశోక్ తదితర 40 కుటుంబాలు వైసీపీని వీడి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి బీసీ జనార్దన్ రెడ్డి కండువా పార్టీలోకి ఆహ్వానించారు.

12 కుటుంబాలు టిడిపిలో చేరిక : సంజామల మండలం బొందల దిన్నె గ్రామానికి కి చెందిన భాగ్యమ్మ, శాంతి కుమారి, మెడిగా కుమారి, మెడిగా రమణమ్మ, నీసు బాలమ్మ, నీసు మేరమ్మ, భాగ్యలక్ష్మి, వెంకటమ్మ, లీలావతి, అంజనమ్మ, రత్నమ్మ తదితర 12 కుటుంబాలకు చెందిన దళిత మహిళలు వైసీపీని వీడి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసి ఇందిరా సమక్షంలో టీడీపీలో చేరారు.

మాజీ ఎమ్మెల్యే సమక్షంలో టిడిపిలో చేరుతున్న వైసిపి నాయకులు, కార్యకర్తలు

టిడిపిలోకి వైసిపి ఎంపిటిసి చేరిక

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

నియోజకవర్గంలోని దొర్నిపాడు మండలం క్రిష్టిపాడు గ్రామ వైసిపి ఎంపిటిసి కట్టుబడి మహబూబ్ బాషాతో పాటు మరో 20 కుటుంబాలు సోమవారం భూమా నివాసంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, భార్గవరామ్ దంపతుల సమక్షంలో వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా భూమా అఖిలప్రియ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చేరుతున్న వారు ఒక నిబద్ధత ఉన్నవారని, అందరికీ తెలుసని, వైసిపి వారిలాగా బలవంతంగా కండువాలు వేసుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని చేసుకుందామని, ఆళ్లగడ్డలో టిడిపిని గెలిపించుకొని ఆయనకు కానుకగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాలుకా టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ సిపి శ్రీనివాసరెడ్డి అలియాస్ వాసు, భూమా వీరభద్రారెడ్డి, రుద్రవరం నాయకులు గంగుల పృథ్వీరాజ్ కుమార్ రెడ్డి, గంగుల ప్రహ్లాద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరుతున్న కట్టుబడి మహబూబ్ బాష తదితరులు

సామాజిక సేవకురాలికి జాతీయ అవార్డు

ప్రజాశక్తి - అవుకు

అవుకు మండలంలోని సంఘపట్నం గ్రామానికి చెందిన సామాజిక సేవకురాలు లక్ష్మీదేవి హైదరాబాదులో జరిగిన ఉగాది పురస్కారాలకు ఎంపికయి జాతీయ మహానంది అవార్డును అందుకున్నారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరంలోని శ్రీ త్యాగరాయ జ్ఞాన సభ నందు జరిగిన ఉగాది పురస్కారాలలో తనకు సామాజిక సేవలలో తగిన గుర్తింపు రావడంతో జాతీయస్థాయి మహానంది అవార్డు, పురస్కార పత్రాన్ని అందించారని సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మరింత సామాజిక సేవ చేసేందుకు ముందుకెళ్తానని తెలిపారు.

నూర్ బాషా దూదేకుల సంఘానికి పెద్దపీట : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

నియోజకవర్గంలో నూరు బాషా దూదేకుల సంఘానికి రాజకీయ పదవుల్లో పెద్దపీట వేసినట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కోవెలకుంట్ల పట్టణం శ్రీ మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నూర్ బాషా దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కోవెలకుంట్ల, సంజామల మండలాలకు చెందిన నూరు భాషా దూదేకుల సంఘం నాయకులు వైసిపికి సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి విజయానికి కోయిలకుంట్ల, సంజామల మండలాల నూర్ బాషా దూదేకుల సంఘం సభ్యులు సంపూర్ణ మద్దతు ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మే 13న జరిగే ఎన్నికల పోలింగ్‌లో అత్యధిక సంఖ్యలో నూర్ భాషా దూదేకుల సంఘం వారు పాల్గొని బనగానపల్లె వైసిపి ఎమ్మెల్యేగా తనకు, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నూర్ బాషా దూదేకుల సంఘం రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు మట్టిపాశి భాష, యువజన జిల్లా అధ్యక్షుడు డిసి హుస్సేన్ బాబు, ఎపి ఇరిగేషన్ శాఖ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కర్రా గిరిజా హర్షవర్ధన్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బివి నాగార్జున రెడ్డి, కోవేలకుంట్ల పట్టణ ఉపసర్పంచ్ జిసిఆర్ సూర్యనారాయణ రెడ్డి, పట్టణ మాజీ సర్పంచి వాసగిరి కృష్ణమూర్తి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథ్ రెడ్డి, ఎన్జీవోస్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు గువ్వల రామకృష్ణారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ లాయర్ మధుసూదన్ రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు షేక్ షాజహాన్, సంజామల మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు చిన్నబాబు, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్బర్ బాషా, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న సంఘం నాయకులు

విశ్వబ్రాహ్మణ వసతి గృహాల నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - మహానంది

మహానంది పుణ్యక్షేత్రం సమీపంలోని పార్వతీపురం కాలనీలో సోమవారం విశ్వ బ్రాహ్మణ సత్రం వద్ద కమిటీ వారి ఆధ్వర్యంలో నాలుగు అంతస్తుల వసతి గృహాలు, అన్నదాన సత్రం, ఫంక్షన్ హాల్ నిర్మించుటకు భూమి పూజ కార్యక్రమం కమిటీ అధ్యక్షులు కే. లక్ష్మీనారాయణ దంపతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ సుమారు నాలుగు కోట్ల వ్యయంతో నిర్మించుటకు నిర్ణయించామన్నారు. ఈ నిర్మాణానికి దాతలు సహకరించి విరివిగా విరాళాలు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కమిటీ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

మొక్కజొన్నకు తప్పిన అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి - మహానంది

మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన రైతు దొమ్మరి తానంగి శ్రీనివాసులు జమాలయ స్వామి దర్గా సమీపంలో సాగు చేసిన మొక్కజొన్న పంటకు సోమవారం అగ్ని ప్రమాదం తప్పింది. ఉపాధి కూలీల పనుల కోసం రహదారి పక్కన కాలువల్లో చెత్తకు నిప్పు పెట్టారు. ఈ మంటలు ఎక్కువ అవ్వడంతో రైతు వెంటనే అప్రమత్తమై మొక్కజొన్న పొలం కాలిపోతుందన్న భయంతో, నంద్యాల అగ్నిమాపక శాఖ వారికి సమాచారం అందించాడు. వెంటనే వారు అక్కడికి చేరుకొని ఎగిసిపడుతున్న మంటలను అదుపు చేశారు. లేకపోయింటే మొక్క జొన్న పంట దగ్ధమై రెండున్నర లక్షల రూపాయల నష్టం వాటిల్లేదని రైతు వాపోయాడు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో శాంతిరాం ఫార్మసీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పాణ్యం

మండలంలోని శాంతిరాం ఫార్మసీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్ శెట్టి తెలిపారు. సోమవారం కళాశాల ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 14న విజయవాడలోని కెఆన్‌విఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫార్మసీ కళాశాలల క్రికెట్ పోటీల్లో మొదటి స్థానం సాధించారని తెలిపారు. విజేతలకు విద్యాసంస్థల ఎండి మిద్దె శివరామ్ అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జి ముని శంకర్, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

టిడిపి అధికారమే లక్ష్యం

- టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

విభేదాలు వీడి టిడిపిని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా అందరి అడుగులు ఉండాలని టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి టిడిపి శ్రేణులను కోరారు. సోమవారం టిడిపి జిల్లా అధ్యక్షులుగా ఎంపికైన తిక్కారెడ్డిని టిడిపి అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఆయన సోదరులు రామకృష్ణారెడ్డితో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి ఒక కుటుంబమని, కుటుంబంలో కలహాలు, విభేదాలు సహజమని, మనమంతా ఒక్కటేనని తెలిపారు. 'మన లక్ష్యం ఒకటే. మంత్రాలయం గడ్డపై టిడిపి జెండా ఎగురవేయడం' అని చెప్పారు. నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని, కనీసం తాగు, సాగునీరు ఇచ్చే పరిస్థితిలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి లేరని విమర్శించారు. రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం టిడిపి గెలుపు అనివార్యమని చెప్పారు. చంద్రబాబు నాయుడు జిల్లాను తన భుజస్కంధాలపై పెట్టారని, ఏడు నియోజకవర్గాల్లో టిడిపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. టిడిపి అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డిని అందరం కలిసి గెలిపించుకుందామని కోరారు. టిడిపి నాయకులు చెన్నబసప్ప ధని, వెంకటపతి రాజు, అడివప్ప గౌడ్, నాడిగేని అయ్యన్న పాల్గొన్నారు.

తిక్కారెడ్డి అండతో మరింత బలం

టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అండతో బీసీల బలం మరింత పెరిగిందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ... తిక్కారెడ్డికి చంద్రబాబు నాయుడు జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చి గౌరవించారని తెలిపారు. టిడిపి అధికారంలోకి రాగానే మళ్లీ ఉన్నత పదవి ఇవ్వడం ఖాయమని చెప్పారు. ఒకే పార్టీ అయినా విభేదాలు సహజమని, పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు తమ అభ్యర్థనతో తిక్కారెడ్డి తమకు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా తన విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. తిక్కారెడ్డి సూచనలు, సలహాలు తీసుకుని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అభివాదం చేస్తున్న నాయకులు

బాలకృష్ణ రోడ్ షోను విజయవంతం చేయండి

నందమూరి బాలకృష్ణ రోడ్ షోను విజయవంతం చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి కోరారు. టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మండల కన్వీనర్ పన్నగ వెంకటేశ్ స్వామి, తెలుగు యువత అధ్యక్షులు సుధీర్ రెడ్డి, నవ యువ నాయకులు దీపక్ తేజ, ఎన్.రాకేష్ రెడ్డి, కౌతాళం చెన్నబసప్ప, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు వెంకటపతి రాజు, అడివప్ప గౌడ్, కొట్రెష్ గౌడ్, బాబు రావు, ఉప్పరహాల్ టిప్పు సుల్తాన్, భరద్వాజ్, రమేష్ గౌడ్, జనసేన ఏసోబు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కూటమి గల్లంతు కావడం ఖాయం

- సీతారామిరెడ్డి సతీమణి గిరిజమ్మ

ప్రజాశక్తి - కౌతాళం

రానున్న ఎన్నికల్లో కూటమి గల్లంతు కావడం ఖాయమని టిటిడి పాలకమండలి సభ్యులు సీతారామిరెడ్డి సతీమణి గిరిజమ్మ, అనుషా, వీణ, కుమారి, మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, సీనియర్ నాయకులు వీర సేనా రెడ్డి, మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కామవరం, చిరుతపల్లి, మల్లనహట్టి, తిప్పలదొడ్డి, కరణి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వై.బాల నాగిరెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసి రాష్ట్రాభివృద్ధిలో పాలుపంచుకోవాలని తెలిపారు. సర్పంచి వసంత్ కుమార్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, దాట్ల సుబ్బరాజు, రాఘవేంద్ర రెడ్డి, అనిల్, మరి గౌడ్, గోవిందు, నరసింహులు, పకీరయ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రాతిదూలం లాగుడు పోటీలు

ప్రజాశక్తి - చిప్పగిరి

శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని నేమకల్లు గ్రామంలో ఎద్దుల రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహిస్తున్నామని సర్పంచి ప్రేమ్ కుమార్, గ్రామ పెద్దలు, ప్రజలు తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈనెల 18న శ్రీరామనవమి రథోత్సవం ఉంటుందని, 19న రాతిదూలం లాగుడు పోటీలు ఉంటాయని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి మొత్తం ఎనిమిది బహుమతులను ప్రకటించామన్నారు. మొదటి బహుమతిని వైసిపి యువ నాయకులు బి.చంద్రశేఖర్ రూ.30 వేలు, రెండో బహుమతి ఎంపిపి జూటూరు హేమలత మారయ్య రూ.25 వేలు, మూడో బహుమతి కుందనగుర్తి దివాకర్ రెడ్డి రూ.22,222 అందజేయనున్నట్లు చెప్పారు. 4, 5, 6, 7, 8వ బహుమతులను లక్ష్మణ స్వామి, గిరి, లింగప్ప, మోహన్ రెడ్డి, తోప్పి వినోద్ అందిస్తున్నారని తెలిపారు. అన్నదానానికి గుంతకల్ ఆర్‌టి హాస్పిటల్, చిప్పగిరి మాజీ సర్పంచి సురేష్ రెడ్డి, సప్లయర్స్ దాతగా వైసిపి కోకన్వీనర్ సత్తిరెడ్డి అందిస్తున్నారని చెప్పారు. పోటీల్లో పాల్గొనే వారు ఈనెల 18లోపు రూ.500 రుసుం చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 7799522840, 8179297147 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

నేమకల్లు బస్టాండ్‌లో చలివేంద్రం ఏర్పాటు

శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా నేమకల్లు బస్టాండ్ దగ్గర నేమకల్లు పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఇఒఆర్‌డి బాలన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శ్రీరామనవమి సందర్భంగా రథోత్సవానికి ప్రజలు ఎక్కువగా వస్తుంటారని తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో బస్టాండ్ దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సర్పంచి ప్రేమ్ కుమార్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నేమకల్లు బస్టాండ్ దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేసిన దృశ్యం

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

-'ఉపాధి' కింద 90 రోజుల పని దినాలు

- హౌసింగ్ పీడీ సిద్ధలింగమూర్తి

ప్రజాశక్తి - గోనెగండ్ల

జగనన్న కాలనీలో ప్రభుత్వం ఇచ్చిన పేదలందరికీ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, ప్రతి లబ్ధిదారునికీ ఉపాధి హామీ చట్టం కింద 90 రోజుల పని దినాలను వర్తింపజేయాలని హౌసింగ్ పీడీ సిద్ధలింగమూర్తి తెలిపారు. సోమవారం ఆయన ఉపాధి హామీ చట్టం ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. హౌసింగ్ లబ్ధిదారులకు 90 రోజుల పని దినాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం జగనన్న కాలనీలో నీటి వసతి, రోడ్లు తదితర మౌలిక సౌకర్యాలపై ఎంపిడిఒ సోనీబాయితో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లాలో అందరికీ ఇల్లు పథకం కింద జగనన్న కాలనీలో 40,490 ఇళ్లు మంజూరు చేసిందని తెలిపారు. వాటిలో 17,034 పూర్తి కాగా 3,793 ఆర్చి దశలో ఉన్నాయని, 9,026 బేస్ మెంట్ పూర్తి చేసుకున్నాయని చెప్పారు. వీటిపై ఉపాధి హామీ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బంది పురోగతిని సమీక్షించి వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి హౌసింగ్ లబ్ధిదారునికీ రెండు దశల్లో 90 రోజుల పని దినాలను వర్తింపజేసి రూ.27 వేల అదనపు లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. హౌసింగ్ డిఇ ప్రసాద్ పాల్గొన్నారు.

వికలాంగుల హక్కులను హరించిన వైసిపి

- సంక్షేమం, అభివృద్ధి కోసం టిడిపికి ఓటేద్దాం

- వికలాంగుల సంక్షేమ సంఘాల జెఎసి నాయకులు బీసీ.నాగరాజు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వికలాంగుల హక్కులను హరించిన వైసిపిని గద్దె దించుదామని, మన సంక్షేమం, అభివృద్ధి కోసం టిడిపికి ఓటేద్దామని వికలాంగుల సంక్షేమ సంఘాల జెఎసి నాయకులు బీసీ.నాగరాజు కోరారు. సోమవారం పట్టణంలోని టిడిపి అభ్యర్థి డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి నివాసంలో నాగరాజు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వికలాంగులు పాల్గొని టిడిపికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం వికలాంగులకు కేవలం రూ.3 వేల పింఛను ఇస్తూ, వికలాంగులకు సంబంధించిన ఎన్నో సామాజిక, సంక్షేమ ఫలాలను దూరం చేసిందని విమర్శించారు. తగిన నిధులు కేటాయించకుండా వికలాంగుల సంక్షేమ శాఖ, కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసిందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రాగానే రూ.6 వేల పింఛను ఇస్తామని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించారని చెప్పారు. వికలాంగులకు సంబంధించిన సామాజిక, సంక్షేమ ఫలాలను అందిస్తామని, వికలాంగుల సంక్షేమ శాఖ, కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయిస్తామని హామీఇచ్చారని తెలిపారు. నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిని గెలిపిస్తామని చెప్పారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ.జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ... వికలాంగుల సంక్షేమానికి కృషి చేస్తామని, సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపిన వికలాంగులకు అందగా ఉంటామని తెలిపారు. తాలూకా వికలాంగుల సీనియర్ నాయకులు కె.ఉరుకుందు, టౌన్ వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు యుకె.ఎర్రిస్వామి, ఆర్‌ఎంపి డాక్టర్ యు.వీరేష్, రంజాన్, సోషల్ మీడియా ప్రచార కార్యదర్శి ముస్తక్, నరసింహులు, గుడికల్ రామకృష్ణ, విశ్వనాథ్, రాజశేఖర్ గౌడ్, గోనెగండ్ల మండల నాయకులు రంగన్న, నందవరం మండల నాయకులు భీమన్న, కేశన్న, ఈరన్న గౌడ్ పాల్గొన్నారు.

నాయకులతో మాట్లాడుతున్న బీవీ

అబద్ధాల బాబు హామీలు నమ్మవద్దు

- బుట్టా ప్రతుల్

ప్రజాశక్తి - నందవరం

అబద్ధాల చంద్రబాబు హామీలు నమ్మి మోసపోవద్దని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కుమారుడు బుట్టా ప్రతుల్ తెలిపారు. సోమవారం మండలంలోని పూలచింత గ్రామంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జగన్ పాలనలో సంక్షేమం అంటే అందరికీ తెలిసేలా చేశారని తెలిపారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి బుట్టా రేణుకను గెలిపించి, జగన్‌కు ఇక్కడి నుంచి కానుకగా పంపిద్దామని కోరారు. బాబు ఏనాడైనా ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారా, ఓటు వేసేముందు ఒకసారి ఆలోచించి జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని తెలిపారు. వైసిపి సీనియర్ నాయకులు శివారెడ్డి గౌడ్, విరుపాక్షిరెడ్డి, చాంద్ బాష, సురేష్ గౌడ్, పేట శ్రీనివాస్ రెడ్డి, పొనకలదిన్నె నాగరాజు, వెంకటేష్, లొడ్డన్న, బొజ్జన్న, నరసింహులు, సోమన్న, థామస్, రంగస్వామి, గోపాల్, పెద్దయ్య పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న బుట్టా ప్రతుల్

వైసిపి గెలుపు ఖాయం

- జిల్లా కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ రామ్ సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - ఆస్పరి

రాష్ట్రంలో మరోసారి వైసిపి గెలుస్తుందని వైసిపి జిల్లా కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ రామ్ సుబ్బారెడ్డి, వైసిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య, ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు పడుతున్న బ్రహ్మరథాన్ని చూసి ఓర్వలేక చంద్రబాబు నాయుడు రాళ్ల దాడి చేయడం పిరికి పంద చర్య అని విమర్శించారు. సోమవారం ఆస్పరిలో ప్రచారం నిర్వహించారు. ముందుగా మారెమ్మ అవ్వ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించి, ప్రజల ఆదరణ పొందిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఆలూరు అసెంబ్లీ నుంచి బుసినే విరుపాక్షిని, కర్నూలు ఎంపీగా బివై.రామయ్యను గెలిపించాలని కోరారు. ఆలూరు నియోజకవర్గంలో టిడిపి జీరో అయిందని, వార్ వన్ సైడ్ అని, వైసిపి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, 15, 20 రోజులకోసారి నీళ్లు వదులుతున్నారని మహిళలు విరుపాక్షి దృష్టికి తెచ్చారు. అధికారంలోకి రాగానే ఆస్పరి మండలంలోని జొహరాపురం గ్రామంలో సమ్మర్ స్టోరేజ్ సంపు ఏర్పాటు చేసి మండలానికి నీరందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఆలూరులో జింకల పార్కు ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటలను కాపాడుతామన్నారు. వైసిపి తాలూకా నాయకులు శశికళ, కృష్ణమోహన్, జెసిఎస్ జిల్లా కన్వీనర్ సురేంద్ర రెడ్డి, సొసైటీ ఛైర్మన్ మాజీ సౌమ్యారెడ్డి, జిల్లా కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ రాఘవేంద్ర, ఆస్పరి, దేవనకొండ జడ్‌పిటిసిలు దొరబాబు, కిట్టు, ఆస్పరి, చిప్పగిరి మండల కన్వీనర్లు పెద్దయ్య, మారయ్య, సొసైటీ ఛైర్మన్ కట్టెల గోవర్ధన్, జెసిఎస్ మండల కన్వీనర్ బసవరాజు, ఎంపిటిసి రాధాకృష్ణ, నాయకులు లక్ష్మీ నారాయణ, శ్రీనివాసులు, కేశవరెడ్డి, దత్తారెడ్డి, పాండు, తిమ్మప్ప, నరసింహులు, ముని, వెంకి పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై విరుపాక్షితో మాట్లాడుతున్న మహిళలు

బుడ్డా సమక్షంలో టిడిపిలో చేరుతున్న కౌన్సిలర్ గౌస్ లాజం

వైసిపి నుండి భారీగా టిడిపిలోకి వలసలు

ప్రజాశక్తి - ఆత్మకూర్

మండలంలో భారీగా అనేక కుటుంబాలు వైయస్సార్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆత్మకూరు పట్టణంలోని ఐదో వార్డ్ కౌన్సిలర్ గౌస్ లాజం. 12వ కౌన్సిలర్ అప్రోచ్ జహ. ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ జరీనా బేగంలో వారి వారి వార్డులలో కార్యక్రమాలను ఏర్పాటు చేసి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో భారీగా మైనార్టీ కుటుంబాలు వైయస్సార్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కొత్త రామాపురం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు, సిద్దాపురం గ్రామానికి చెందిన ఏడుకొండల ఆధ్వర్యంలో 25 కుటుంబాలు, నల్లకల్వ గ్రామానికి చెందిన నూతన ఓటర్లు 50 మంది, వడ్ల రామాపురం గ్రామానికి చెందిన గోపాల్ రెడ్డి, లింగేశ్వర్ వేచి, పుల్లయ్య తదితరులు, కురుకుంద గ్రామానికి చెందిన వనమాల పుల్లయ్య వాలంటరీ నాగేంద్ర తదితరులు, కృష్ణాపురం గ్రామానికి చెందిన మా భాష నాయకత్వాన పలువురు టిడిపిలో చేరారు. సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఆత్మకూరు పట్టణం కోలాహలంగా కనిపించింది. దాదాపు 500 కుటుంబాలు మైనార్టీ ప్రజలు టిడిపిలో చేరారు. బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో శ్రీశైల నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు.

ముఖ్యమంత్రి సమక్షంలో వైసీపీలో చేరుతున్న అహ్మద్ హుస్సేన్

వైసిపిలోకి అహ్మద్ హుస్సేన్

ప్రజాశక్తి - ఆత్మకూర్

టీడీపీ సీనియర్ నాయకులు, రాష్ట్రమాజీ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్, హజ్ కమిటీ మాజీ చైర్మన్ అహ్మద్ హుస్సేన్ వైయస్ఆర్‌సీపీ గూటికి చేరారు. సోమవారం నాడు కేసరపల్లి నైట్ స్టే పాయింట్ వద్ద ముఖ్యమంత్రి వైయస్.జగన్ సమక్షంలో శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆధ్వర్యంలో అహ్మద్ హుస్సేన్ తన అనుచరులతో కలిసి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే టీడీపీ అఫీసియల్ స్పోక్స్ పర్సన్ ముస్తాఫా మొమిన్, కర్నూలు జిల్లా తాలీమీ బోర్డు అధ్యక్షుడు ముఫ్తీ నూర్ మహమ్మద్, మహమ్మద్ ఇలియాస్‌లు వైయస్ఆర్‌సీపీలో చేరారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు విజయం సిద్ధించాలని, ఎలాంటి ఆటంకాలు రాకూడదని ముఫ్తీ నూర్ మహమ్మద్ దువా చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్ పాల్గొన్నారు.

94 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

బండి ఆత్మకూరు మండలంలోని గ్రామ వాలంటీర్ల రాజీనామాలు రోజురోజుకు తారస్థాయికి చేరింది. సోమవారం ఒకేరోజు 94 మంది వాలంటీర్లు రాజీనామా పత్రాలను ఎంపీడీవో విజయరావుకు ఇవ్వడం జరిగిం దని ఎంపీడీవో విజయ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంది తోపాటు ఈర్నపాడు, ఏ కోడూరు, ఎర్రగుంట్ల, పెద్దదేవలా పురం, జి లింగాపురం గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న వాలంటీర్లు రాజీనామాలను సమర్పించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పరిపాల నను తమ ద్వారా అందించడం ఓర్చుకోలేక తమపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి తమన్న విధుల నుండి తప్పించడం జరిగిందని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా మూకుమ్మడి రాజీనామాలు సమర్పిస్తున్నట్లు వారు తెలిపారు.

ఎంపీడీవోకు రాజీనామా పత్రాలు అందిస్తున్న వాలంటీర్లు

పార్టీ గెలుపుకు కృషి చేద్దాం : బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గంగుల సారికారెడ్డి

ప్రజాశక్తి - కొత్తపల్లి

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ శ్రేణులు కటసికట్టుగా శ్రమించి జగనన్ననే మరల సీఎంను చేసుకోవాలని, లేకపోతే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కుంటుపడతాయని వైఎస్సార్సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని నాగంపల్లి, శివపురం, - ఎం. లింగాపురం, గోకవరం, గువ్వలకుంట్ల, కొత్తపల్లి, నందికుంట, దుద్యాల గ్రామాలలో పర్యటించి ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. ముందుగా ఊరురా స్వయంగా సర్పం చులు, ఎంపీటీసీలు, ముఖ్యనాయకుల ఇళ్లను సందర్శించి పార్టీగెలుపు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీశ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీ గెలుపుకోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. టీడీపీ, జనసేన, బీజేపీ మాయ హామీలను ప్రజలు నమ్మిమోసపోవద్దని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సోమల సుధాకరరెడ్డి, నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్ధనరెడ్డి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కె. సుధాకరరెడ్డి, కో-ఆప్టెడ్ మెంబర్ మహమ్మద్ గౌస్, వైఎస్సార్సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ ఎల్లయ్య, సచివాలయాల మండల కన్వీనర్ నాగలక్ష్మిరెడ్డి, కొలనుబారతి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ వెంకటనాయుడు, సర్పంచులు మారెన్న, విజయ్కుమార్, బాల ఎల్లయ్య, మశమ్మ, ఎంపీటీసీలు శివన్న, అలీబాషా, సోమల స్రవంతి, జయమ్మ, మాజీ జెడ్పీటీసీ పురుషోత్తం రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచులు సంతోషమ్మ, పుష్పలత, వైఎస్సార్సీపీ నాయకులు మద్దిలేటియాదవ్. నారాయణ రెడ్డి, మాభాషా, శ్రీనివాసులు, రామకష్ణ. మునిరంగ, కష్ణుడు, పుల్లన్న, అచ్చిరెడ్డి, రహంతుల్లా, రవీంద్రారెడ్డి, బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డిని, నంద్యాల ఎంపి అభ్యర్థి పోచా బ్రహ్మానందారెడ్డిని గెలిపించాలని గంగుల సారికారెడ్డి కోరారు. మండలంలోని మల్లెవేములలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు,సర్పంచ్ ఈదుల సరోజమ్మ, జడ్‌పిటిసి లక్ష్మిదేవి,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి రమణ,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి,వైసీపీ నాయకులు పాల్గొన్నారు. **డోన్ :** అభివృద్ధి, సంక్షేమం వైసిపితోనే సాధ్యం అని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. డోన్ పట్టణంలోని 4వ వార్డులో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పట్టణంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు కర పత్రాల ద్వారా వివరించుకుంటూ మరలా గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగు తుందని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి ఓటేసి మరలా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోన్ నియోజకవర్గన్ని పులివెందుల తరహాలో అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. కార్యక్రమం లో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.శ్రీరాములు, ఉమ్మడి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు సట్టి.రాజశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్‌ఎండి జాకీర్ హుస్సేన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్.రఫీ, నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్, నియోజవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ టియి.దినేష్ గౌడ్,పట్టణ యూత్ అధ్యక్షుడు ఆర్ యి రాజవర్ధన్ గౌడ్,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్న సప్తశైల రాజేష్

టిడిపిలో చేరిన హరిసర్వోత్తమరావు

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు మండలం సీనియర్ రాజకీయ నాయకులు ఏ హరి సర్వోత్తమరావు దాదాపుగా 500 మందితో టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో టిడిపిలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా ఏ. హరి సర్వోత్తమరావు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే విజన్ ఉన్న చంద్రబాబుతోనే సాధ్యమనిటీడీపీలో చేరుతున్నట్లు తెలిపారు. మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ సీనియర్ నాయకులు హరి సర్వోత్తమరావు ఎంతో అనుభవం కలిగిన వ్యక్తి అని రాజకీయ విశ్లేషకుడు అని ఇలాంటి వారందరూ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాబోయే తరానికి మంచి జరగాలన్న రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న చంద్రబాబుతో సాధ్యమని గుర్తించి తన అనుచరులతో పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. హరిసర్వోత్తమరావుతోపాటు భూమా రాములమ్మ, మిట్ట కందాల రఘురామి రెడ్డి, మన్యం పుల్లయ్య, ఆర్య వెంకటేశ్వరరావు, నబి రసూల్, జలాల్ సాహెబ్, సుంకన్న సుమారు 500 మంది పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నందికొట్కూరు టిడిపి అభ్యర్థి జయ సూర్య, నాయకులు హరినాథ్ రెడ్డి, బండ్లమూరి వెంకటేశ్వరరావు, రవీంద్రనాథ్ రెడ్డి, గోవిందు, నాయకులు పాల్గొన్నారు.

కండువా కప్పి ఆహ్వానించిన మాండ్ర శివానందరెడ్డి

కోటావీధిలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి -నందికొట్కూరు టౌన్ : నందికొట్కూరు పట్టణంలోని 19వ వార్డు కోటా వీధిలో వార్డు ఇంచార్జ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య ఎన్నికల ప్రచారం చేశారు. డోర్ టు డోర్ తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఓటు గిత్త జయసూర్యకు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, చిన్న పుల్లారెడ్డి, చంద్రారెడ్డి, మురళీధర్ రెడ్డి, ఎల్లీశ్వర్ రెడ్డ్, కిరణ్ కుమార్ రెడ్డి, రమణారెడ్డి, మోహన్ రెడ్డి, శెట్టి వీరన్న, శెట్టి రవి, శంకర్, జయన్న, అచ్చెన్న, వార్డు ఇంచార్జ్ లు ముర్తుజావలి, జాకీర్ హుస్సేన్, జమీల్, రసూల్, వేణుగోపాల్, వహీద్, సత్తార్, చాంద్ బాషా, షాలు, రవి, మల్లికార్జున రెడ్డి, భరత్, శాంతరాజు, ఎల్లయ్య ఆచారి, ఏసేపు, సురేంద్ర, గిరి, శ్రీకాంత్ గౌడ్, ఉపేంద్ర, కళాకార్, నిమ్మకాయల రాజు, రాజన్న, జయన్న, కష్ణారెడ్డి, మన్సూర్, మహిళ అధ్యక్షురాలు మీనాక్షిదేవి, జనసేన నాయకులు మధు, పుష్పరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

కట్నం కోసం వేధింపులు

- పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి -ప్యాపిలి

ప్యాపిలి పట్టణంలోని బీసీ కాలనీలో నివాసం ఉంటున్న రేష్మ అనే మహిళ తనను అదనపు కట్నం తీసుకురావాల్సిందిగా భర్తతో పాటు అతని కుటుంబ సభ్యులు వేధిస్తున్నారని సోమవారం ప్యాపిలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని రామకష్ణాపురం గ్రామానికి చెందిన రేష్మ కు ప్యాపిలి పట్టణం బీసీ కాలనీకి చెందిన మునిల్లా సాహెబ్ తో నాలుగు సంవత్సరముల కిందట వివాహం జరిగింది. వీరికి మతిస్థిమితం లేనికుమార్తె జన్మించింది. పెళ్లయినప్పటి నుంచి భర్త మునిల్లా సాహెబ్, అతని తల్లి రోశ్నాబి, భర్త సోదరులు పెద్ద కాజా, చిన్న కాజా అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని తెలిపింది. పెళ్లి సమయంలో తన తల్లిదండ్రులు కట్నం కింద 5.5 తులాల బంగారం,1.10 లక్షల నగదు ఇచ్చినట్లు తెలిపింది. అయినప్పటికీ అదనపు కట్నం బంగారు డబ్బులు తీసుకురావాలని శారీరకంగా హింసిస్తున్నట్లు ఆమె తెలిపింది.ఇదే విషయాన్ని ఈనెల 12వ తేదీన ఆమె తల్లిదండ్రులు తన భర్తను అడిగితే భర్తతోపాటు అతని సోదరులు సైకిల్ చక్రంతో దాడి చేసి గాయపరిచినట్లు వాపోయింది. కట్నం కోసం తన భర్తతో పాటు అతని తల్లి, సోదరులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అదనపు కట్నం తీసుకురావాలని వేధిస్తున్న భర్త పై కేసు పెట్టిన మహిళ రేష్మ

టిప్పర్ ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు మండలం చెలిమిల్ల గ్రామానికి చెందిన మహేష్ (24) రోడ్డు ప్రమాదంలో మృతి చెం దాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మహేష్ మోటార్ సైకిల్‌పై పాముల పాడుకు వెళ్తుండగా తెలుగు గంగ కాలువ వద్ద నేషనల్ హైవే పనులకు మట్టిని తరలిస్తున్న టిప్పర్ ఢీకొనడంతో తీవ్ర గాయాలు పాలయ్యాడు. చికిత్స నిమిత్తం కర్నూల్‌లోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా కోలుకోలేక మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

మృతిచెందిన మహేష్

కొత్త రామాపురంలో అంబేద్కర్ జయంతి

ప్రజాశక్తి - ఆత్మకూరు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని కొత్త రామాపురం గ్రామంలో పి సుధాకర్, దర్శనం, రమేష్, షాబోలు ప్రతాప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డ్రమ్స్ వాయిద్యాలతో ఘనంగా గ్రామ వీధుల్లో అంబేద్కర్ చిత్రపటానికి గ్రామ ప్రజలు పూలమాలలు వేసి ఆనందోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి సుధాకర్ మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అణగారిన పేద ప్రజల కోసం తన జీవితాన్ని అంత దార పోశారన్నారు. ఎన్నో అవమానాలను భరించి ప్రపంచ ప్రపంచ మేధావిగా రాజనీతిజ్ఞుడుగా ఎదిగాడన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుధాకర్, ఎస్. శ్రీరంగస్వామి, వెంకటేశ్వర్లు, పి వెంకటేశ్వర్లు, జి సురేష్ బాబు, రాజారావు, ఎస్ శీను గోపాలకృష్ణ, యువ డ్రమ్స్ కళాకారులు ప్రజలు పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న గ్రామస్తులు

ఉపాధి కల్పించి, వలసలు నివారించాలి

- రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు

ప్రజాశక్తి - ఆదోనిరూరల్

సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి, పరిశ్రమలు స్థాపించి, ఉపాధి కల్పించి వలసలను నివారించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆదోనిలోని ఎన్‌జిఒస్ హోమ్‌లో వ్యకాస మండల కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన రైతుసంఘం, వ్యకాస, సిఐటియు, కెవిపిఎస్, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న, సిఐటియు పట్టణ కార్యదర్శి గోపాల్ మాట్లాడారు. ఆదోని ప్రాంతం పాలకుల నిర్లక్ష్యం వల్ల పూర్తిగా వెనుకబడిపోయిందని విమర్శించారు. ఆదోని ప్రాంతం కరువు, వలసలకు నిలయంగా ఉందని తెలిపారు. ఎల్ఎల్‌సి చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు ఏర్పాటు చేసి, యువతకు

సదస్సులో మాట్లాడుతున్న లింగన్న

ఉపాధి కల్పించాలని వామపక్ష ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదోని ప్రాంత అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసి చేతులు దులుపుకుందని, నిధులు కేటాయించలేదని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించకుండా నదుల అనుసంధానమంటూ వెనుకబడిన ప్రాంతాల్లో ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులు పూర్తి చేయడం లేదన్నారు. కరువు వల్ల పంటలు దెబ్బతిని రైతులు, కూలీలు నష్టపోతున్నారని తెలిపారు. ఉపాధి కోసం వలసలు వెళ్తున్నారని చెప్పారు. జింకల వల్ల పంటలు దెబ్బ తిని నల్లరేగడి పొలాల రైతులు పంటలు వేయలేకపోతున్నారన్నారు. ఆదోనిని కరువు మండలంగా ప్రకటించినప్పటికీ నేటికీ రైతులకు పంట నష్టపరిహారం అందలేదని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని, కుప్పగల్, గణేకల్ తదితర గ్రామాల్లో భూమి కొనుగోలు చేసి శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని కోరారు. ఆదోని మండలానికి మోడల్ స్కూల్ మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న పాండవగల్ పెద్దచెరువు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెద్దహరివాణం, పెద్దతుంబలం ప్రాథమిక వైద్య కేంద్రాలను 50 పడకల ఆస్పత్రులుగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. సిఐటియు పట్టణ అధ్యక్షులు తిప్పన్న, రైతుసంఘం మండల కార్యదర్శి అయ్యప్ప, సిఐటియు మండల అధ్యక్షులు రామాంజనేయులు, ప్రజాసంఘాల నాయకులు తిక్కప్ప, బాషా, చిన్న తిక్కన్న, అబ్బాస్, లక్ష్మన్న, పాండురంగ, గోవిందు, మునిస్వామి, రామాంజనేయులు, రెహమాన్, హనుమంతు రెడ్డి పాల్గొన్నారు.

40 మంది వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి- గోనెగండ్ల

గోనెగండ్ల మండలంలో సోమవారం 40 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. గోనెగండ్లలో ఏడుగురు, అల్వాలలో 13 మంది, ఎర్రబాడులో 8 మంది, కున్నూరులో 12 మంది మొత్తం 40 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాల వల్ల తాము వాలంటీర్ల విధుల నుంచి వైదొలగుతున్నట్లు, రాజీనామా లేఖను ఎంపిడిఒ సోనీ బాయికి అందజేశారు.

రాజీనామా లేఖలు అందజేస్తున్న వాలంటీర్లు

మద్యం, డబ్బు తరలించకుండా చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్ : రానున్న ఎన్నికల్లో మద్యం, డబ్బు, ఇతర విలువైన వస్తువులు, సామగ్రి అక్రమంగా తరలించకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఇస్వి ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం మండలంలోని పెద్దహరివాణం, సంతేకుడ్లూరు గ్రామ శివారులోని ఆంధ్ర, కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో పోలీసు చెక్‌పోస్టును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎస్పీ కృష్ణకాంత్, డిఎస్పీ శివ నారాయణస్వామి, రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి పర్యవేక్షణలో పోలీసు సిబ్బందితో వాహనాల తనిఖీ చేపడుతున్నామని తెలిపారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ప్రధాన రోడ్డుతో పాటు గ్రామ శివారు నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే మార్గాల ద్వారా ఆంధ్రలోకి వస్తున్న వాహనాలను చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేస్తున్నామని చెప్పారు.

వాహనాల తనిఖీలు చేపడుతున్న ఎస్ఐ

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం : టిడిపి

ప్రజాశక్తి - నందవరం

నాగులదిన్నె గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని టిడిపి నాయకులు తెలిపారు. సోమవారం మండలంలోని నాగులదిన్నె గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికీ తిరిగి ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఐదేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను వివరించారు. రానున్న రోజుల్లో టిడిపి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ.జయనాగేశ్వర రెడ్డికి, కర్నూలు ఎంపీ అభ్యర్థి నాగరాజు ఓటు వేసి గెలిపించాలని కోరారు. టిడిపి సీనియర్ నాయకులు ఈరన్న గౌడ్, మాధవరావు దేశాయ్, ఖాసీం వలీ, గురురాజ్ దేశాయ్, గోపాల్, బ్రహ్మానంద రెడ్డి, జబ్బర్, ఈరన్న, ఉరుకుందు, వీరేష్ పాల్గొన్నారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి - దేవనకొండ

కొత్తపేట గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మద్దిలేటితో పాటు 10 కుటుంబాలు వైసిపిలో చేరాయి. సోమవారం దేవనకొండలోని వైసిపి కార్యాలయంలో వైసిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య, ఆలూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సురేందర్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధితో ముందుకు తీసుకెళ్లారని తెలిపారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.

ARB. CLAIM PETITION No. 126/2023.

Between:-

M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd.,
Rept. by its Legal Officer

.... Disputant

And

R. PRASHANTH & Others

...Opponents

1. R.Prashanth,S/o.R.Seshulu,Hindu Aged about 33years, Occ:Private Employee R/o.H.No.23-41, Near Old Bus Stand, Alampur Mahaboob Nagar, Dist. T.S.,
2. Shaik Zahida Begum,W/o. S.Anwar Basha,Muslim Aged about 35years, R/O. H.No. 45-25-R9, Ashok Nagar, Kurnool, City & Dist.
3. R.Prashanth,S/o.R.Seshulu,Hindu Aged about 33years, Occ:Private Employee R/o.H.No.23-41, Near Old Bus Stand, Alampur Mahaboob Nagar, Dist. T.S.,
4. G.Dhaunjaya Goud, S/o.Yadagiri Goud, Hindu Aged about 29years, Occ: Private Employee, H.No.45/203-A-2-3, 1st Floor, Ashok Nagar, Kurnool, City & Dist.

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 30-04-2024 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

వైసిపిలో చేరిన మాజీ కౌన్సిలర్ నరసప్ప

వైసిపిలో చేరుతున్న నరసప్ప

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వైసిపి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, రాష్ట్ర వీరశైవ లింగాయత్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ వై.రుద్ర గౌడ్, బుట్టా శివ నీలకంఠ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్ సమక్షంలో టిడిపి మాజీ కౌన్సిలర్ కొయ్య నరసప్ప సోమవారం వైసిపిలో చేరారు. బత్తిని కుమార్, బత్తిని మోహన్, వెంకటేష్, నాయిని యువరాజ్, జి.సుంకన్న, బసవరాజు, ఈ.పెద్ది, ఈ.సుంకమ్మ, ఈ.లక్ష్మి జి.మహేష్, జి.పెద్ది, కె.కృష్ణ, రాము, ఎ.వెంకటేష్, డి.పరమేష్, జిఆర్.రాము, సుమారు 100 మంది వైసిపిలో చేరారు. బుట్టా రేణుక, రుద్ర గౌడ్, బుట్టా శివ నీలకంఠ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే టిడిపి నాయకులు ఈడిగ (గౌడ్) సంఘం జిల్లా కార్యదర్శి కడివెళ్ల ఉరుకుందుగౌడ్, సుదర్శన్ గౌడ్, చిన్న రాముడు గౌడ్, నరసప్ప గౌడ్, బజ్జి గౌడ్, వీరేష్ గౌడ్, శ్రీనివాసులు గౌడ్, నరసయ్య గౌడ్, పెద్దయ్య గౌడ్, నరసింహులు గౌడ్, విజయేంద్ర గౌడ్, రవి గౌడ్, బుసి గౌడ్, నరసింహ గౌడ్, శీనప్ప గౌడ్, అంజి గౌడ్ మలకన్న, సుమారు 300 మంది వైసిపిలో చేరారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, బుట్టా శివ నీలకంఠలు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, బుట్టా శివ నీలకంఠ సమక్షంలో రాయలసీమ కోఆర్డినేటర్ కమిటీ నియోజకవర్గ సభ్యులు రాజ్ కుమార్, మహేంద్ర, దస్తగిరి, వీరేష్, ఫరూక్ బాష, అర్జున్, గిరి, శాంతరాజు, రామకృష్ణ, ప్రతాప్, నడవలయ్య, నరసింహ, రామాంజి, శీను, బాలరాజు, సుమారు 100 మంది వైసిపిలో చేరారు.

శ్రీ మహానందీశ్వరస్వామి దేవస్థానము, మహానంది, నంద్యాల జిల్లా

షార్టు టెండర్ ప్రకటన (6వ పిలుపు)

ఆర్.సి.నెం.ఎ4/1258/2023 ఇ-టెండరు, సీల్డు టెండరు, బహిరంగ వేలం ప్రకటన తేది :15-04-2024

శ్రీ మహానందీశ్వరస్వామి దేవస్థానము, మహానంది, నంద్యాల జిల్లా హక్కు భుక్తములోని క్రింద తెలిపిన ఐటములు అనగా 1 నుండి 4 వరకు ఐటములకు ఇ-టెండరు, సీల్డు టెండరు & బహిరంగ వేలములు మరియు వ.నెం.5కు బహిరంగ వేలములు తేది: 24.04.2024న నిర్వహించబడును. ఆసక్తి, అర్హత గలవారు షరతులకు లోబడి టెండర్సు నందు పాల్గొనవచ్చును.

వ.నెం.	ఐటము వివరము	కాలపరిమితి	ధరావత్తుజి
1	నవగ్రహముల వద్ద దీపారాధన సామాగ్రి విక్రయించు లైసెన్సు హక్కు	25.04.2024 నుండి 31.03.2025	రూ. 5,00,000=00
2	పచ్చి కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకొను లైసెన్సు హక్కు	25.04.2024 నుండి 31.03.2025	రూ. 2,00,000=00
3	వాహన పూజలు జరిపించు లైసెన్సు హక్కు	25.04.2024 నుండి 31.03.2025	రూ. 1,00,000=00
4	జె.ఎస్.డబ్ల్యు.మరుగుదొడ్ల నిర్వహణ లైసెన్సు హక్కు	25.04.2024 నుండి 31.03.2025	రూ. 2,00,000=00
5	గోశాల యందు ఉన్న ఎరువు (ఉన్నది ఉన్నట్లుగా)	----------	రూ. 5,000=00

సీల్డు టెండరు (ఆన్లైన్) నందు పాల్గొనదలచిన వారు తేది: 22.04.2024 నుండి తేది: 23.04.2024 వరకు ఉ॥గం. 10:00 నుండి సా॥గం.5:00లలోపు షెడ్యూలు ఖరీదు రూ.1000/-లు చెల్లించి సీల్టు టెండరు షెడ్యూలు పొందవచ్చును.

పూర్తిగా నింపిన సీల్టు టెండర్ షెడ్యూళ్ళను తేది: 24.04.2024న దేవస్థాన కార్యాలయం నందు ఉంచు టెండరు బాక్సు నందు ఉ॥గం.11:00 లోపు దాఖలు చేయవలెను.

ఈ-ప్రొక్యూర్మెంట్ (అన్లైన్) టెండర్ల నందు పాల్గొనదలచిన వారు www.tender.apeprocurement.gov.in సంప్రదించవచ్చును.

బహిరంగ వేలములు తేది: 24.04.2024న దేవస్థాన కార్యాలయం నందు ఉదయం గం.11:00ల నుండి ప్రారంభమగును, ఇతర వివరములకు దేవస్థానము కార్యాలయ ఫోను నెం. 08514-234726 ద్వారా సంప్రదించవచ్చును.

సం/- కె.చంద్రశేఖర్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి

గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్ : మండలంలోని గ్రామాల్లో రోజురోజుకు తాగునీటి ఎద్దడి తీవ్రమవుతోంది. అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. మండలంలోని జాలమంచి, గణేకల్, పాండవగల్, బసాపురం, పెద్దహరివాణం, సంతేకుడ్లూరు, బైచిగేరి, కపటి, నెట్టేకల్, సాంబగల్, పెద్దపెండేకల్, చిన్నపెండేకల్, దిబ్బనకల్ గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. నీటి కోసం రోజూ ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తాగునీటి పథకాలకు నీరు సక్రమంగా సరఫరా కావడం లేదు. గతేడాది వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భ జలమట్టం బాగా తగ్గిపోయింది. చాలా గ్రామాల్లోని తాగునీటి బోర్లల్లో నీరు అడుగంటి పైకి రావడం లేదు. కొన్ని గ్రామాల్లో బోర్లు పూర్తిగా ఎండిపోయాయి. మరికొన్ని బోర్లలో నీరు అరకొరగా వస్తోంది. బిందెడు నీటి కోసం గ్రామీణ ప్రజలు గంటల కొద్దీ నిరీక్షించాల్సి వస్తోంది. బోర్లలో నీటి మట్టం అడుగంటిపోయింది. గ్రామాల్లోని మహిళలు, వృద్ధులు తాగునీటి కోసం సమీప వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి అవస్థలు పడి తెచ్చుకుంటున్నారు. అధికారులు స్పందించి గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

బైచిగేరిలో తాగునీటి కోసం ఉంచిన బిందెలు

PUBLIC NOTICE

The Branch Manager,
Central bank of India,
ADONI

It is hereby informed to General Public that our customer Smt.Y.M.Sharada, W/o. M.Purushotham, resident of D.No.MIG11, A.P.Housing Board Colony, Cell No. 9440813339, she lost her original Regd.Sale Deed, Dt.08.12.2000, Doc. No.4440/2000 pertaining to her residential property situated near Baba Garden, Adoni. If anybody found the said Original Regd. Sale Deed mentioned above may be handed over to our Bank or to the customer mentioned above address within seven days from the date of publication, otherwise deemed that efforts are invain and bank will proceeded further in sanctioning of the loan.

Branch manager,
Central bank of India, Adoni.
Cell No.6304906643

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.

ARB. CLAIM PETITION No. 125/2023.

Between:-

M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd.,
Rept. by its Legal Officer

.... Disputant

And

B. SANJEEVA KUMAR & Others

...Opponents

1. B.Sanjeeva Kumar,S/o.B.Krishna Murthy, Hindu Aged about 41years, Occ: Private Employee, R/o. H.No.50, LIG-1-63, Housing Board Colony, Kurnool City & Dist.
2. R.Parshanth,S/o.R.Seshulu,Hindu Aged about 33years,Occ:Private Employee R/o. H.No.23-41, Near Old Bus Stand, Alampur Mahaboob Nagar, Dist. T.S.,
3. G.DhaunjayaGoud,S/o.YadagiriGoud, Hindu Aged about 29years, Occ: Private Employee,R/o. H.No.45/203-A-2-3, 1stFloor, Ashok Nagar, Kurnool, City & Dist.

NOTICE TO OPPONENTS No. 1 TO 3

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 30-04-2024 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.

ARB. CLAIM PETITION No. 130/2023.

Between:-

M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd.,
Rept. by its Legal Officer

.... Disputant

And

D. VENKATESWARLU & Others

...Opponents

1. D.Venkatewarlu,S/o.D.Narasimhudu, Hindu Aged about 46years, Occ: Private Employee, R/o.H.No.1-110,Kocheruvu,Dhone, Kurnool Dist.
2. V.Mahesh,S/o.V.Sekhar,Hindu Aged about 40years,Occ: Private Employee H.No.8/36, Old Andhra Bank, Dhone, Kurnool Dist.
3. D.Lalitha,D/o.D.Ramudu,Hindu Aged about 39years,Occ:Private Employee H.No.8/36, Old Andhra Bank, Dhone, Kurnool Dist.

NOTICE TO OPPONENTS No. 1 TO 3

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 30-04-2024 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

అంధ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు : కలెక్టర్ సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాష్ట్రంలోనే తొలిసారి కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసిన అంధుల డిజిటల్ లైబ్రరీ అంధ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఇవ్వనుందని జిల్లా కలెక్టర్ డా జి.సృజన పేర్కొన్నారు. సోమవారం స్థానిక బి క్యాంప్ క్వార్టర్స్ విజ్ఞాన్ మందిర్ సమీపంలో ఉన్న జాతీయ అంధుల సమాఖ్య స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ లో కలెక్టర్ ముఖ్య ప్రణాళిక అధికారి పర్యవేక్షణలో అంధుల కొరకు ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా అందరికీ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొని రావడం ముఖ్యమన్నారు. దృష్టి లోపం ఉన్న వారికైనా, ఫిజికల్లీ చాలెంజ్డ్ వారికైనా చదువుకునే పుస్తకాల నుండి, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాల నుండి, సాహిత్య పుస్తకాల నుండి మిగిలిన వారిలాగే జ్ఞానం పొందాలన్న ఒక మంచి సంకల్పంతో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేశామన్నారు. దృష్టిలోపం ఉన్నవారికి డిజిటల్ లైబ్రరీలో ఉపయోగిస్తున్న టెక్నాలజీ ద్వారా పుస్తకాలను ఆడియో రూపంలో విని చదువుకోవచ్చునని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఒ హిమ ప్రభాకర్ రాజు, సాంఘిక సంక్షేమ శాఖ జెడి రంగ లక్ష్మీదేవి, సిపిఒ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ భారతి, జాతీయ అంధుల సమాఖ్య కర్నూలు శాఖ అధ్యక్షుడు పుష్పరాజ్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, సభ్యులు రాఘవయ్య, విశ్వనాథ్‌రెడ్డి, కీబోర్డు శిక్షకుడు తనూజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంధుల డిజిటల్ లైబ్రరీని ప్రారంభిస్తున్న కర్నూలు కలెక్టర్ సృజన

టిడిపి జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరిస్తున్న పి.తిక్కారెడ్డి

టిడిపి జిల్లా అధ్యక్షులుగా పాలకుర్తి తిక్కారెడ్డి

ప్రధాన కార్యదర్శిగా ఆకేపోగు ప్రభాకర్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

టిడిపి కర్నూలు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులుగా పాలకుర్తి తిక్కారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆకెపోగు ప్రభాకర్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈమెరకు జిల్లా పార్టీ కార్యాలయంలో తాజా మాజీ అధ్యక్షులు బిటి నాయుడు వారికి జిల్లా పార్టీ బాధ్యతలు అప్పగించారు. అనంతరం బిటి నాయుడుతో పాటు కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి టిజి. భరత్, నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు కార్పొరేటర్ పద్మలతారెడ్డి, డాక్టర్ కెవి సుబ్బారెడ్డి ముంతాజ్ బేగం తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

పెండేకల్ ఎస్‌బిఐలో పనిచేయని ఏటిఎం

పట్టించుకోని అధికారులు - ఇబ్బందుల్లో వినియోగదారులు

ప్రజాశక్తి-తుగ్గలి : తుగ్గలి మండలం పెండెకల్లు ఆర్ఎస్ లో ఏర్పాటు చేసిన ఎస్‌బిఐ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎటిఎం పనిచేయకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ఎస్‌బిఐ పరిధిలోని ఎద్దుల దొడ్డి, ముక్కెళ్ల, మారెళ్ళ, బొంది మడుగుల, పెండేకల్లు, రాంపల్లి, రామకొండ, ఇంద్రంపల్లి, చనగొండ్ల తదితర గ్రామాలతో పాటు వివిధ గ్రామాల ప్రజలు ఎక్కువ శాతం ఎక్కడినే అకౌంట్లు చేయించుకున్నారు. ఎటిఎం పూర్తిగా పనిచేయకపోవడంతో దూరం నుండి వచ్చిన ప్రజలు ఎటిఎం నిరాశకు గురై వెను తిరిగి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది ఏమిటని ఎస్‌బిఐ అధికారులును అడిగితే వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారన్నారు.కొన్నిసార్లు బ్యాంక్ అధికారులు అడిగిన వారు పట్టించుకోవడంలేదని వినియోగదారులు అధికారులపై మండిపడుతున్నారు.

పట్టుబడిన వెండి ఆభరణాలు చూపుతున్న పోలీసులు

వెండి ఆభరణాలు పట్టివేత

ప్రజాశక్తి రుద్రవరం.

ఎన్నికల నియమావళిలో భాగంగా పోలీసులు తనిఖీల్లో ఎలాంటి రశీదులు లేని వెండి ఆభరణాలు తరలిస్తుండగా పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. వివరాలు.. సోమవారం ఎస్సై నిరంజన్ రెడ్డి తమ సిబ్బందితో రుద్రవరం, నరసాపురం మార్గమధ్యలో తనిఖీలు నిర్వహించారు. రుద్రవరం సమీపంలోని పెట్రోల్ బంకు దగ్గర టివిఎస్ బైక్ తనిఖీ చేయగా ఎటువంటి రసీదులు లేకుండా 45 జతల వెండి పట్టీలను చాగలమర్రికి చెందిన షేక్ అబ్దుల్లా తీసుకెళ్తుండగా వాటిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వాటిని తూకం వేయగా 3 కేజీల 150 గ్రాముల ఉంది.వీటిని వీఆర్వో వెంకటరమణ పంచాయతీ సిబ్బంది సమక్షంలో పంచనామ నిర్వహించి నంద్యాలలోని ట్రెజరీ కార్యాలయంలో అప్పగించారు.

నిర్భయంగా ఓటు వేయండి

నంద్యాల పట్టణంలో పోలీసు కవాతు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నిష్పక్షపాతంగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి కె.శ్రీనివాసులు కోరారు. సోమవారం నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ నుండి శ్రీనివాస్ సెంటర్, టెక్కె మార్కెట్ యార్డు,రెండవ పట్టణ పోలీస్ స్టేషన్, సాయిబాబా నగర్, దేవనగర్ వరకు నిర్వహించిన పోలీసు కవాతు కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ ఏ పద్మజ, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకే కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో ప్రజలు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఎస్‌పి రవీంద్రనాథ్ రెడ్డి, ఇన్స్పెక్టర్‌లు చలపతి, రాజారెడ్డి, నరసింహులు, ఇస్మాయెల్, దస్తగిరి బాబు, శివ ప్రసాద్ రెడ్డి, కేంద్ర సాయుధ బలగాల అధికారులు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు

నంద్యాల పోలీస్ కవాతులో కలెక్టర్ శ్రీనివాస్ ,ఎస్‌పి ఎస్ రఘువీర్‌రెడ్డి, జెసి

ఇంటింటా ప్రచారంలో టిడిపి నేతలు

ప్రజాశక్తి-తుగ్గలి

మండలంలోని గిరిగెట్ల, ఆమీనాబాద్, రాతన గ్రామాలలో సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేస్తూ మే 13న జరుగుతున్న ఎన్నికలలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెఇ. శ్యామ్ బాబును, ఎంపీ అభ్యర్థినాగరాజు ను గెలిపించాలని ప్రజలను కోరారు. రాతన గ్రామంలో జయహో బిసి ప్రోగ్రాం, బిసి డిక్లరేషన్ కార్యక్రమాల సభలు నిర్వహించారు. టిడిపి రాష్ట్ర నాయకులు మనోహర్ చౌదరి మాట్లాడుతూ టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, సంక్షేమ పథకాలు కూడా పేదలకు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు, మనోహర్ చౌదరి, బత్తిన వెంకటరాముడు, సురేష్ చౌదరి, మైరాముడు,సత్య ప్రకాష్, ఈరమ్మ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బిసి సెల్ అధ్యక్షులు మల్లికార్జున

'ఊరిమర్లు' కథలకు సడ్లపల్లె పురస్కారం

ప్రజాశక్తి -కర్నూలు కల్చరల్

కథారచయిత మారుతీ పౌరోహితం రాసిన ఊరిమర్లు కథాసంపుటికి హిందూపురం తపన సాహిత్యవేదిక వారి ఉత్తమ కథాపురస్కారం వరించింది. సీమ మాండలిక రచనకు పెట్టింది పేరైనా ప్రముఖ కథారచయిత సడ్లపల్లె చిదంబరరెడ్డి స్థాపించిన ఈ పురస్కారం ఈ ఏడాది కర్నూలుకు వరించింది. తపన సంస్థ ద్వారా మొట్టమొదటిసారి ఈ ఏడాది 2024 నుండే 'సడ్లపల్లె కథా పురస్కారం' ప్రారంభించారు. ఈ పోటీలకు ఐదు రాష్ట్రాల నుండి 60 పుస్తకాలు వచ్చినట్లు సంస్థ ప్రకటించింది. న్యాయనిర్ణేతలుగా ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి(అనంతపురం), కెపి. అశోక్ కుమార్ (సికింద్రాబాద్), అట్టాడ అప్పల నాయుడు (శ్రీకాకుళం) వ్యవహరించారని సడ్లపల్లి పేర్కొన్నారు. ఈ పోటీలో కర్నూలుకు చెందిన రచయిత మారుతీ పౌరోహితం రాసిన 'ఊరి మర్లు' పుస్తకం పురస్కారానికి ఎంపిక అయిందని ఈ పురస్కారం క్రింద రూ.10 వేల నగదు ప్రశంసా పత్రం ఇస్తామని ప్రకటించారు. ప్రత్యేక ప్రోత్సాహక బహుమతికి గాను బెంగళూరుకు చెందిన తెలుగు రచయిత్రి ఝాన్సీ పాపుదేశి " రచించిన "దేవుడమ్మ మరో 10 కథలు పుస్తకం ఎంపికైందని వీరికి రూ.5000 నగదు, ప్రశంసా పత్రం అందజేయనున్నట్టు తపన సాహితీవేదిక తెలిపింది. పురస్కార ప్రధాన కార్యక్రమ వివరాలు త్వరలో ప్రకటిస్తున్నట్లు వ్యవస్థాపకులు చిదంబర రెడ్డి తెలిపారు.

బిసిలకు పెద్దపీట

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

బిసిలకు అభివృద్ధి లక్ష్యంగా స్థాపించిన పార్టీ తెలుగుదేశం అని ఆ పార్టీ పాణ్యం బిసి సెల్ అధ్యక్షులు మల్లికార్జున అన్నారు. పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం, సల్కాపురం గ్రామంలో జయహో బిసి సభ నిర్వహించారు. నంద్యాల పార్లమెంట్ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి, పాణ్యం టిడిపి అభ్యర్థి గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు జయహో బీసి మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా బిసి సెల్ అధ్యక్షులు మల్లికార్జున, టిడిపి కల్లూరు మండల అధ్యక్షులు డి.రామాంజనేయులు, నాయకులు ఎన్‌వి రామకష్ణ, పెరుగు పురుషోత్తం రెడ్డి, పర్ల మహానంది, క్యాతురు మధు, గంగాధర్ గౌడ్, ఉలిందకొండ ఇవి.రమణ , మాదేశ్, కె ధనుంజయ, మహేష్ గౌడ్, దేవేందర్ రెడ్డి, కె శ్రీనివాసులు, మేకల శేషన్న, కె సోమేశ్వరయ్య పాల్గొన్నారు.

పత్తికొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

డిసిసి అధ్యక్షుడు కె. బాబురావు

ప్రజాశక్తి-పత్తికొండ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ చేసి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు కె. బాబురావు పేర్కొన్నారు. సోమవారం పత్తికొండ పట్టణంలోని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని డిసిసి అధ్యక్షులు కె.బాబురావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర సహాయ కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ, డిసిసి ఉపాధ్యక్షులు ఎబి నాయుడు, వెంకట్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, ఎవి. నాయుడు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ లాజరస్, అడ్వకేట్ ప్రసాద్ బాబు, డిసిసి కార్యదర్శి వెల్దుర్తి శేషయ్య, జిల్లా సహాయ కార్యదర్శి రామలింగయ్య పల్లి రవి, మహమ్మద్ హుస్సేన్, ముస్లిం మైనార్టీ నాయకుడు ఖాద్రి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న బాబురావు